
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక
APTEL/2011/39851
# సామాజిక తెలంగాణ
జాతీయ దినపత్రిక epaper.samajikatelangana.in



Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 287 | శనివారం 13-06-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-



## పెట్రోల్ బంకుల వద్ద
# భారీ డీజిల్ కొనుగోళ్లకు బ్రేక్

- ఒక్కో వాహనానికి 200 లీటర్లకే పరిమితి
- పరిశ్రమలు ప్రత్యేక సరఫరా వ్యవస్థల నుంచే కొనుగోళ్లు
- 90 రోజుల పాటు అమల్లో కేంద్ర ఆంక్షలు
- పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం

పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలతో ఇంధన సరఫరాపై ఒత్తిడి పెరగడంతో కేంద్రం కఠిన చర్యలకు దిగింది. పెట్రోల్ బంకుల వద్ద భారీ స్థాయిలో డీజిల్ కొనుగోళ్లకు బ్రేక్ వేస్తూ, ఒక్కో వాహనానికి రోజుకు 200 లీటర్ల పరిమితి విధించింది. పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులు ప్రత్యేక సరఫరా వ్యవస్థల నుంచే ఇంధనం కొనుగోలు చేయాలని ఆదేశిస్తూ, ఈ ఆంక్షలను 90 రోజుల పాటు అమలు చేయనుంది.

2 లో



## భారత నౌకలపై దాడి
# చేసింది ఇరాన్..

- హార్ముజ్ జలసంధి ఘటనపై ఖండన వ్యక్తం చేసిన డొనాల్డ్ ట్రంప్
- ఇరాన్ డ్రోన్లతోనే దాడులు జరిగాయని 'ట్రూత్' వేదికగా వెల్లడి
- అమెరికాపై ఇరాన్ చేస్తోన్న తప్పుడు ప్రచారాన్ని ఎండగట్టిన ట్రంప్
- గతంలో భారత నౌకలపై జరిగిన దాడుల్లో ముగ్గురు మృతి, 21 మంది క్షేమం
- అమెరికానే దాడి చేసిందన్న ప్రచారానికి చెక్ పెడుతూ ఇరాన్ వైఖరిని తప్పుబట్టిన అమెరికా అధ్యక్షుడు

న్యూఢిల్లీ,

: హార్ముజ్ జలసంధి వద్ద భారత నౌకలపై దాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ దాడి ఇరాన్ పనే అని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. భారత నౌకలపై ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని, ఈ దాడి ఆమోదయోగ్యం కాదని ట్రంప్ అన్నారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ట్రూత్ వేదికగా శుక్రవారం స్పందించారు. ఇంతవరకు భారత నౌకలపై దాడి చేసింది అమెరికానే అని ప్రచారం జరిగింది.దీనిపై ఇటు అమెరికా, అటు ఇరాన్ అధికారికంగా స్పందించలేదు. కానీ, తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. గత రాత్రి భారత నౌకపై జరిగిన ఈ దాడికి కారణం ఇరాన్ అన్నారు. ఇరాన్ డ్రోన్లతో దాడి చేసిందని, ఈ దాడిని ట్రంప్ ఖండించారు. మరోవైపు అమెరికాతో ఒప్పందం కుదిరిందని ఇరాన్ తప్పుడు ప్రచారం చేస్తోందని ట్రంప్ విమర్శించారు. ఈ విషయంలో ఇరాన్ తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. భారత వాణిజ్య నౌకలపై జరిగిన దాడిలో 21 మందిని సహాయక బృందాలు రక్షించగా, ముగ్గురు మరణించారు. రెండుసార్లు భారత నౌకలపై దాడి జరిగింది. ఈ దాడికి కారణం అమెరికానే అని భావించిన భారత ప్రభుత్వం అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. అది కూడా రెండుసార్లు సమన్లు ఇచ్చింది. ఇదే సమయంలో ట్రంప్ స్పందించడం ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఇరాన్, అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై అమెరికా దాడి చేస్తోంది. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడి చేస్తోంది. హార్ముజ్ జలసంధి వద్ద చిక్కుకుపోయిన నౌకలపై జూన్ 8న తొలిసారి దాడి జరిగింది. ఆ తర్వాత గురువారం మరోసారి దాడి జరిగింది. ఈ దాడులు అమెరికానే చేసిందనే ప్రచారం మొదలైంది.

## తెలంగాణలో ఎవరైనా రాజకీయం
# చేసుకోవచ్చు

### శాంతిభద్రతల కారణంగానే పవన్ సభకు నిరాకరణ



- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పక్కా తెలంగాణ ద్రోహి
- తెలంగాణ కోసం ఏ ఒక్క మంచి పని చేయలేదు
- కెటిఆర్ చెప్పినట్లల్లా ఢిల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు
- హిట్లర్ ఆదర్శమని ఎవరైనా చెబుతారా
- మీనాక్షి సీట్ చోరీకి బిజెపి కుట్ర రాజకీయాలు
- మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్
- ఢిల్లీలో కాంగ్రెస్ నేత రాహుల్‌తోను భేటీ

న్యూఢిల్లీ, సామాజిక తెలంగాణ

తెలంగాణకు వచ్చేందుకు.. వెళ్లేందుకు.. పోటీ చేసేందుకు.. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎవరు ఎక్కడైనా రావచ్చు..పోవచ్చన్నారు. ఇందుకు పవన్ కళ్యాణ్ అతీతుడు కాదన్నారు. న్యూఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే.. పవన్ కల్యాణ్‌పై తమ మంత్రులు మాట్లాడారన్నారు. తెలంగాణకు వచ్చివెళ్లేందుకు.. పోటీ చేసేందుకు పవన్‌కల్యాణ్‌కు పూర్తి స్వేచ్ఛ ఉందన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడినందునే పవన్ విషయంలో మా మంత్రులు స్పందించారు. శాంతిభద్రతల కారణంతోనే ఆయన సభకు అనుమతి ఇవ్వలేదు. ఏపీలో చాలాసార్లు జగన్ సభలకు అనుమతి ఇవ్వలేదు. ఎందుకు అనుమతి ఇవ్వలేదో పవన్‌కల్యాణ్ చెప్పాలన్నారు. -మిగతా 2 లో



## మీనాక్షికి సుప్రీంలో
# దక్కని ఊరట

- నామినేషన్ తిరస్కరణపై పిటిషన్ కొట్టివేత
- ఎన్నికల ప్రక్రియ మధ్యలో జోక్యం చేసుకోలేమన్న సర్వోన్నత న్యాయస్థానం
- ఫలితాల అనంతరం హైకోర్టును ఆశ్రయించాలని సూచన
- రిటర్నింగ్ అధికారి నిర్ణయం ఏకపక్షమన్న అభిషేక్ మను సింఘ్వీ వాదనలు

న్యూఢిల్లీ సామాజిక తెలంగాణ

రాజ్యసభ ఎన్నికల నామినేషన్ తిరస్కరణ వ్యవహారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌కు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ బరిలో నిలిచిన ఆమె నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ప్రస్తుతం ఎన్నికల పక్రియ కొనసాగుతు న్నందున, ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని కోర్టు స్పష్టం చేసింది. నామినేషన్ తిరస్కరణపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం 'ఎన్నికల పిటిషన్' దాఖలు చేసుకోవచ్చని స్పష్టం చేస్తూ, మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. -మిగతా 2 లో



2 లో

# కీలక లాజిస్టిక్స్ హబ్‌గా తెలంగాణ

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి: ఎఫ్‌టీసీసీఐ సదస్సులో మంత్రి డి. శ్రీధర్ బాబు
- భౌగోళిక స్థానాన్ని వ్యూహాత్మక ప్రయోజనంగా మార్చుకున్న తెలంగాణ
- సరుకుల ఎగుమతుల్లో దేశంలోనే 7వ స్థానం.. రూ.1.61 లక్షల కోట్ల ఎగుమతులు నమోదు
- వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాలకు విమాన కనెక్టివిటీ విస్తరించాలని సూచన
- ఏఐ, ఈవీ వాహనాల వినియోగం, నైపుణ్యాభివృద్ధిపై నిపుణుల విస్తృత చర్చ



# సర్ ప్రక్రియ.. ఓ భూతం లాంటిది

- కాంగ్రెస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో ఓట్ల తొలగింపునకు కుట్ర
- ఓటు పోకుండా ప్రతి ఒక్కరూ సైనికుడిలా పనిచేయాలి
- ఈడీ, సీబీఐల పేరుతో నేతలను లొంగతీసుకునేందుకు కేంద్రం యత్నం
- అగ్రనేత రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పార్టీ శ్రేణులకు పిలుపు

ఖమ్మం సామాజిక తెలంగాణ

ఎస్ఐఆర్ సర్ అనేది భయంకరమైన ఒక భూతమని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభివర్ణించారు. చట్టం అనే ముసుగులో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దొంగ దారి ఎస్ఐఆర్ అని తెలిపారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఏదులాపురంలో బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. అధికారులు ముందు ఓటు మ్యాపింగ్ చేస్తారని పేర్కొన్నారు. గ్రామంలో ఓట్లు తొలగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ బూత్ లెవల్ ఏజంట్లకు ఆయన స్పష్టం చేశారు. వివిధ కారణాలతో ఓట్లు తొలగిస్తారని బూత్ లెవల్ ఏజంట్లను అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రాంతాల్లో ఓటర్ లిస్టు పేరుతో ఓట్లు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ ద్వారా రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న పార్టీలను కేంద్రం ఓడించిందని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఓట్ల తొలగింపును తిప్పి కొట్టాల్సిన బాధ్యత బీఎల్ఏలదేనని స్పష్టం చేశారు. -మిగతా 2 లో




## మాకు పర్మిషన్ తో సంబంధం లేదు
# అంతా మా ఇష్టం

- అక్రమ నిర్మాణాలకు అడ్డ అమీన్ పూర్ గడ్డ
- అమీన్ పూర్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు
- అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి
- అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్

హైదరాబాద్/ పటాన్చెరు /సామాజిక తెలంగాణ ఇన్వెస్టిగేషన్ బ్యూరో

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడా లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు పెద్ద గండి పడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఈ అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ కమిషనర్ కాని, టౌన్ ప్లానర్ కాని పట్టించుకోవడం లేదని స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు మౌనంగా ఉండటంతో పలు అనుమానాలు వెలువడుతున్నాయి. అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు బిల్డర్ల కు వత్తాసు పలుకుతున్నట్టు వ్యవహరిస్తున్నారు. బిల్డర్ల ఇష్టం ఎంత కడితే అంత కట్టుకోండి అక్కడికి మేము వెళ్ళము, అడగము అనే దొరణిలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. అమీన్ పూర్ -మిగతా 2 లో



# పెట్రోల్ బంకుల వద్ద భారీ డీజిల్ కొనుగోళ్లకు బ్రేక్

-ఒక్కో వాహనానికి 200 లీటర్లకే పరిమితి
-పరిశ్రమలు ప్రత్యేక సరఫరా వ్యవస్థల నుంచే కొనుగోళ్లు
-90 రోజుల పాటు అమల్లో కేంద్ర ఆంక్షలు
-పెట్రోల్ బంకులపై ఆంక్షలు విధించిన కేంద్రం




**న్యూఢిల్లీ,**
పశ్చిమాసియా పరిణామాలతో ముడిచమురు రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్రోల్ బంకుల నుంచి భారీ మొత్తంలో పెట్రోల్, డీజిల్ కొనుగోలుపై నిషేధం విధించింది. ఈ ఆంక్షలు 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని స్పష్టం చేసింది. ఒక వాహనానికి రోజుకు 200 లీటర్ల కంటే ఎక్కువ డీజిల్‌ను నింపవద్దని రిటైల్ అవుట్‌లెట్ల యాజమాన్యాలకు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. సాధారణంగా బల్క్ ఇంధన ధరలు, రిటైల్ ధరల్లో చాలా వ్యత్యాసం ఉంటుంది. ముఖ్యంగా డీజిల్ ధర పెట్రోల్ బంకుల్లో లీటర్‌కు రూ. 95.20గా ఉండగా.. బల్క్ ధర రూ.134.50 పలుకుతోంది. దీంతో ఇటీవల కొన్ని పరిశ్రమ వర్గాలకు చెందిన, వాణిజ్య వినియోగదారులు బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచి కాకుండా పెట్రోల్ బంకుల నుంచి ఎక్కువ మొత్తంలో ఇంధనాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొన్ని బంకుల్లో పెట్రోల్, డీజిల్ విక్రయాలు అసాధారణ స్థాయిలో పెరిగినట్లు అధికారులు గుర్తించారు. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో రిటైల్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీన్ని అరికట్టేందుకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ **శాఖ తాజా ఆదేశాలిచ్చింది.** పరిశ్రమ, వాణిజ్య అవసరాల కోసం వినియోగదారులు రిటైల్ పెట్రోల్ బంకుల్లో ఇంధనం కొనుగోలు చేయకుండా నిషేధం విధించింది. బల్క్ సప్లయ్ చైన్‌ల నుంచే వారు పెట్రోల్, డీజిల్ కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. అంతేగాక, పెట్రోల్ బంకుల వద్ద ఒక వాహనానికి లేదా ఒక కస్టమర్‌కు రోజుకు 200 లీటర్లకు మించి డీజిల్‌ను విక్రయించొద్దని ఆదేశించింది. ఈ డీజిల్‌ను పునర్విక్రయించకూడదని సూచించింది. ఈ ఆదేశాలు తొలుత 90 రోజుల వరకు అమల్లో ఉంటాయని, అవసరమైతే పరిస్థితిని బట్టి పొడిగిస్తామని పెట్రోలియం మంత్రిత్వశాఖ తమ ఉత్తర్వుల్లో వెల్లడించింది.

# మీనాక్షికి సుప్రీంలో దక్కని ఊరట

మొదటి తరువాయి

జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసుపై కీలక విచారణ జరిపింది. మీనాక్షి నటరాజన్ తరఫున కోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ బలమైన వాదనలు వినిపించారు. ఆమెపై ఎలాంటి క్రిమినల్ కేసులు లేవని, ఒక ప్రైవేట్ ఫిర్యాదుకు సంబంధించిన అంశాన్ని కోర్టు ఇంకా పరిగణనలోకి కూడా తీసుకోలేదని సింఘ్వీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఆ వ్యవహారంలో కేవలం నోటీసు మాత్రమే ఇచ్చారని, అలాంటప్పుడు క్రిమినల్ కేసుల వివరాలను అఫిడవిట్‌లో వెల్లడించలేదనే ప్రశ్నే ఉత్పన్నం కాదని ఆయన వాదించారు. రిటర్నింగ్ అధికారి చట్ట విరుద్ధంగా, అత్యంత ఏకపక్షంగా వ్యవహరించి నామినేషన్‌ను తిరస్కరించారని కోర్టుకు విన్నవించారు. అయితే, గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మైలురాయి లాంటి తీర్పులను ఉటంకించిన ధర్మాసనం, ఎన్నికల ప్రక్రియ మధ్యలో కోర్టులు జోక్యం చేసుకోలేవని తేల్చి చెప్పింది. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై ఇప్పుడు స్టే ఇవ్వలేమని, బాధితులు ఎన్నికల అనంతరం తగిన హైకోర్టును ఆశ్రయించడమే ఏకైక మార్గమని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో మీనాక్షి నటరాజన్‌కు ప్రస్తుతానికి న్యాయపరమైన ఉపశమనం లభించనట్లయింది.

# సర్ ప్రక్రియ.. ఓ భూతం లాంటిది



మొదటి తరువాయి

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఉన్న అభిమానం కాపాడుకుంటే చాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ లబ్ధి పొందాలని చూస్తే.. దానిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలి?పారు. రాజ్యసభ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్‌కు టికెట్ ఇస్తే బీజేపీ గెలవదని తెలిసి కూడా ఆ పార్టీ అభ్యర్థిని పెట్టిందని చెప్పారు. తెలంగాణాలో ఎఫ్ఐఆర్ ఉందని అన్యాయంగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. ఇంతకు ముందు ఓట్లు దొంగిలించారని.. ఇప్పుడు సీట్లు దొంగిలించారని బీజేపీ తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. సీబీఐ, ఈడీ పేరుతో గెలిచిన వారిని.. వారి వైపు తిప్పుకునేందుకు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చూస్తుందని మండిపడ్డారు. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి మనమందరం అండగా ఉండాలని పార్టీ శ్రేణులకు మంత్రి పొంగులేటి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం కుట్రలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ సైనికుడిలా కష్టపడి ఓటు పోగొట్టకుండా జాగ్రత్త పడాలని బీఎల్ఏలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు.

# తెలంగాణలో ఎవరైనా రాజకీయం చేసుకోవచ్చు

మొదటి తరువాయి

తనకు హిట్లర్ ఆదర్శం అని తానెప్పుడూ చెప్పలేదని స్పష్టంచేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్నవారు ఎవరైనా.. హిట్లర్ తమకు ఆదర్శం అని చెబుతారా? అని ప్రశ్నించారు. పార్టీ అధిష్ఠానంతో జరిగిన సమావేశంలో మంత్రివర్గ విస్తరణపై చర్చ జరగలేదని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీలో తనను ఆయనే కౌగిలించుకున్నారని .. తాను కౌగిలించుకోలేదని సీఎం రేవంత్ వెల్లడించారు. తెలంగాణపై కేంద్రం వివక్ష చూపుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆదేశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పాటిస్తున్నారని విమర్శించారు. పలు ప్రాజెక్టులకు నిధులు విడుదల కాకపోవడానికి కిషన్‌రెడ్డే కారణమని మరోమారు కుండబద్దలు కొట్టారు. రీజినల్ రింగ్ రోడ్డుకు కూడా కిషన్‌రెడ్డి అడ్డుపడ్డారని గుర్తు చేశారు. తుమ్మిడిహెట్టి కోసం మహారాష్ట్ర సీఎంతో కిషన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. తెలంగాణ కోసం ప్రధానితో ఒక్కసారైనా మాట్లాడారా అని కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఎక్కడైనా తెలంగాణకు అనుకూలంగా మాట్లాడినట్లు నిరూపించాలన్నారు. ఎవరి వద్ద వ్యతిరేకంగా మాట్లాడారో వాళ్లే నాకు చెప్పారు. పోలవరం కోసం 5 మండలాలను ఏపీలో కలిపారు. అదేరీతిలో తెలంగాణ కోసం మహారాష్ట్ర నుంచి 1500 ఎకరాలు సాధించలేరా?మహారాష్ట్రను ఒప్పించే వరకు క్యాబినెట్ సమావేశానికి రానని కిషన్‌రెడ్డి, రాజీనామా చేస్తామని 8 మంది భాజపా ఎంపీలు చెప్పలేరా?ఆ పార్టీ ఎంపీలు గట్టిగా అడిగితే రాష్ట్రానికి నిధులు వస్తాయి కదా! రీజినల్ రింగ్ రోడ్డు ను కూడా కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారు. కేటీఆర్ చెప్పినట్లు కిషన్‌రెడ్డి డ్రామా ఆడుతున్నారని మండిపడ్డారు. గాడ్సేనే కాదు.. కిమ్‌ను కూడా బీజేపీ ఆదర్శంగా తీసుకుందని సీఎం రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా అన్నారు. బీజేపీకి తెలిసింది ఓట్ చోరీ.. లేకపోతే సీట్ చోరీ అని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో సంఖ్యాబలం లేకపోయినా మూడో అభ్యర్థిని నిలబెట్టినప్పుడే బీజేపీ దుర్బుద్ధి బయటపడిందన్నారు. మీనాక్షి నామినేషన్ తిరస్కరణ అప్రజాస్వామిక చర్య అని అభివర్ణించారు. ఆమె నామినేషన్ తిరస్కరణ అత్యంత బాధాకరమన్నారు. మీనాక్షి నటరాజన్‌పై అసలు కేసే లేదని స్పష్టం చేశారు. మహిళా వ్యతిరేకి బీజేపీ అని సీఎం రేవంత్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ వ్యవహారంలో రిటర్నింగ్ అధికారి (ఆర్వో) భాజపా కార్యకర్తలా వ్యవహరించారని విమర్శించారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌ను భాజపా ఆదర్శంగా తీసుకుందని.. ఆ పార్టీ నేతలు ఆయనలా ప్రవర్తిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఉత్తర కొరియాలోనూ ఎన్నికలు జరుగుతాయని, ఫలితాలు మాత్రం అధ్యక్షుడు చెప్పిన విధంగా వస్తాయన్నారు. ఇదిలావుంటే ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌తో సిఎం రేవంత్ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగానే అయనను కలిసినట్లు తెలిసింది.

# కీలక లాజిస్టిక్స్ హబ్‌గా తెలంగాణ

- రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి: ఎఫ్‌టీసీసీఐ సదస్సులో మంత్రి డి. శ్రీధర్ బాబు
- భౌగోళిక స్థానాన్ని వ్యూహాత్మక ప్రయోజనంగా మార్చుకున్న తెలంగాణ
- సరుకుల ఎగుమతుల్లో దేశంలోనే 7వ స్థానం.. రూ.1.61 లక్షల కోట్ల ఎగుమతులు నమోదు
- వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాలకు విమాన కనెక్టివిటీ విస్తరించాలని సూచన
- ఏఐ, ఈవీ వాహనాల వినియోగం, నైపుణ్యాభివృద్ధిపై నిపుణుల విస్తృత చర్చ

హైదరాబాద్
కీలక మౌలిక వసతుల అభివృద్ధి, ప్రగతిశీల విధానాలతో తెలంగాణ దేశంలోనే అత్యంత ఆశాజనకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా వేగంగా ఎదుగుతోందని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి డి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హెచ్ఐసిసి నోవోటెల్‌లో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) ఆధ్వర్యంలో అంతర్జాతీయ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్ సదస్సు (ఐసీఎస్ఎల్ 2026) ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి డి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. వ్యూహాత్మక మౌలిక వసతుల అభివృద్ధి, ప్రగతిశీల విధానాలతో తెలంగాణ



దేశంలోనే అత్యంత ఆశాజనకమైన లాజిస్టిక్స్ కేంద్రంగా వేగంగా ఎదుగుతోందని అన్నారు. సరఫరా, డిమాండ్ల మధ్య అత్యల్ప దూరమే లాజిస్టిక్స్ అని, రాష్ట్రానికి సముద్ర తీరం లేకపోయి నప్పటికీ తన భౌగోళిక స్థానాన్ని వ్యూహాత్మక ప్రయోజనంగా మార్చుకుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక గణాంకాలను వెల్లడించారు. దేశ జిడిపిలో తెలంగాణ వాటా దాదాపు 5 శాతంగా ఉండగా.. సరుకుల ఎగుమతుల్లో దేశంలోనే 7వ స్థానంలో నిలిచింది. గడచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం రూ. 1.61 లక్షల కోట్లకు పైగా ఎగుమతులను నమోదయ్యాయి. ఎగుమతుల సూచిక -2024లో దేశవ్యాప్తంగా 8వ స్థానంలో ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లాజిస్టిక్స్ పాలసీ 2.0, మనోహరాబాద్ ప్రతిపాదిత మెగా మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్క్ వంటివి రాష్ట్రాన్ని అంతర్జాతీయ హబ్‌గా మారుస్తున్నాయన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని మంత్రి పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు ఆర్ రవికుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రముఖ హబ్-అండ్-స్పోక్ కేంద్రంగా ఎదగడానికి అన్ని అనుకూలతలు ఉన్నాయన్నారు. అభివృద్ధి చెందుతున్న వరంగల్, కరీంనగర్, ఖమ్మం నగరాలకు విమాన కనెక్టివిటీని విస్తరించడం ద్వారా రాష్ట్రం పూర్తి సామర్థ్యాన్ని అందుకోగలదని సూచించారు. ఎఫ్‌టీసీసీఐ లాజిస్టిక్స్ కమిటీ చైర్మన్ కమల్ జైన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో విధాన నిర్ణేతలు, పరిశ్రమల ప్రతినిధులతో నాలుగు కీలక ప్యానెల్ చర్చలు జరిగాయి. ఇందులో భాగంగా మౌలిక వసతుల విస్తరణ జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్, ఫ్యూచర్ ఫ్రెయిట్ గ్రిడ్, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికత, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో నైపుణ్యాభివృద్ధి వంటి భవిష్యత్తు అవసరాలపై నిపుణులు విస్తృతంగా చర్చించారు. భారతదేశ లాజిస్టిక్స్ పోటీతత్వాన్ని పెంచేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చిన ఈ ప్రారంభ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, జీఎస్టీ అండ్ కస్టమ్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ అరుణ్ కుమార్, ఎఫ్‌టీసీసీఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కెకె మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మాకు పర్మిషన్ తో సంబంధం లేదు అంతా మా ఇష్టం

మొదటి తరువాయి

మున్సిపల్ పరిధిలోని పరిమిషన్ లేనటువంటివి పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు కనీసం కన్నెత్తి కూడ చూడడం లేదంటే లోపాయకారి ఒప్పందమైన కుదురుచుకున్నారా..? లేదా నిద్రమత్తులో నైనా ఉన్నారా..? అనే ప్రశ్నలు స్థానికంగా తలెత్తుతున్నాయి. అమ్యా అమ్యాలకు అలవాటు పడ్డ మున్సిపల్ అధికారులు. కడుపులో చల్ల కదల కుండా ఆఫీసుల్లోంచి కదలడం లేదు. దింతో అక్రమ




నిర్మాణాలు చేపడుతున్న వారికి ఆడిందే ఆట పాడిందే పాట అన్నాట్టు గా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సప్లై చైన్ వ్యవస్థకు వెన్నుముకలాంటి వారు ఆర్యవైశ్యులు...

**- తెలంగాణ సమాజంలో,**
**ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర...**
**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి....**
**- ఘనంగా ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులకు అభినందన సత్కారం...**

హైదరాబాద్/ సామాజిక తెలంగాణ
తెలంగాణ సమాజం, ఆర్థిక వ్యవస్థలో ఆర్యవైశ్యుల పాత్ర అనన్య సామాన్యమైనదని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలోని కిరాణాదుకాణం నుంచి మహానగరాల్లో భారీ పరిశ్రమలు నడిపే దాకా తమదైన పాత్ర పోషిస్తూ...... సప్లై చైన్ కు వారు వెన్నుముకలా నిలుస్తున్నారని చెప్పారు. హైదరాబాద్ చంపాపేట్ లో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అభినందన సత్కారం మరియు సంఘం నూతన కార్యవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టీజీ వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే బీగాల గణేశ్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. రాష్ట్రంలో మున్సిపల్,



పంచాయతీ ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన ఆర్యవైశ్యులను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం, ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా ప్రజాసేవను గొప్పవరంగా భావించాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యాపార ధర్మం పాటించటంలో, లాభాలను సమాజ శ్రేయస్సుకు వెచ్చించటంలో ఆర్యవైశ్యులు ముందుటారని మల్ రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. పన్నుల రూపంలో భారీ ఆదాయాన్ని సమకూరుస్తూ, రాష్ట్ర సంక్షేమ పథకాల అమలుకు పరోక్షంగా అందిస్తున్న తోడ్పాటును ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఆర్యవైశ్యుల్లోనూ అనేక మంది పేదలున్నారని... వారి సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

# మాకు పర్మిషన్ తో సంబంధం లేదు అంతా మా ఇష్టం

**-అక్రమ నిర్మాణాలకు అడ్డ అమీన్ పూర్ గడ్డ అమీన్ పూర్ లో అడ్డగోలుగా అక్రమ నిర్మాణాలు పట్టించుకునే నాధుడే కరువయ్యారు**

**-అక్రమ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద గండి**

**-అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్**








సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట్, పటేల్ గూడా లో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు పెద్ద గండి పడుతున్న అధికారులు మాత్రం చోద్యం చూస్తూ ఉండిపోయారు. ఈ అక్రమ నిర్మాణాల పై మున్సిపల్ కమిషనర్ కాని, టౌన్ ప్లానర్ కాని పట్టించుకోవడం లేదని స్థానికంగా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు మౌనంగా ఉండటంతో పలు అనుమానాలు వెలువడుతున్నాయి. అధికారుల తీరుపై స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు బిల్డర్ల కు వత్తాసు పలుకుతున్నట్టు వ్యవహరిస్తున్నారు. బిల్డర్ల ఇష్టం ఎంత కడితే అంత కట్టుకోండి అక్కడికి మేము వెళ్ళము, అడగము అనే దొరణిలో అధికారులు ఉన్నట్టు తెలుస్తోంది. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పరిమిషన్ లేనటువంటివి పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న పట్టించుకోని మున్సిపల్ అధికారులు కనీసం కన్నెత్తి కూడ చూడడం లేదంటే లోపాయకారి ఒప్పందమైన కుదురుచుకున్నారా. లేదా నిద్రమత్తులో నైనా ఉన్నారా. అనే ప్రశ్నలు స్థానికంగా తలెత్తుతున్నాయి. అమ్యా అమ్యాలకు అలవాటు పడ్డ మున్సిపల్ అధికారులు. కడుపులో చల్ల కదల కుండా ఆఫీసుల్లోంచి కదలడం లేదు. దింతో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారికి ఆడిందే ఆట పాడిందే పాట అన్నాట్టు గా ఉంది. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఖజానాకు గండి పడకుండా తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# సమ సమాజ స్థాపన కోసం సిపిఎం పోరాటం

మక్తల్ 12 జూన్ (సామాజిక తెలంగాణ)
సమాజంలో ధనిక పేదల మధ్య అంతరాన్ని తగ్గించి సమానత్వాన్ని సాధించేందుకు సిపిఎం పార్టీ పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జి వెంకట్రామిరెడ్డి అన్నారు శుక్రవారం రోజు మక్తల్ మండల పరిధిలోని సత్యారం గ్రామంలో సిపిఎం పార్టీ జండా ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ఆయన ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు పేద ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే పార్టీ సిపిఎం పార్టీ అని అన్నారు అన్యాయానికి వ్యతిరేకంగా పీడనకు ధోపిడికి వ్యతిరేకంగా పేద ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు విద్య వైద్యం ప్రజలకు అందాలని వాటిని వ్యాపార మయంగా చేయొద్దని హితవు పలికారు దేశ సంపదనంతా కొద్దిమంది బడా పారిశ్రామిక వేత్తల పరం చేస్తున్న మన ప్రధానమంత్రి మోడీ వైఖరిని ప్రజలందరూ ఖండించాలని కోరారు దేశ సంపదనంతా బడాపారులకు అప్పజెప్పేందుకు మన ప్రధానమంత్రి మోడీ ద్వంద విధానాలను కొనసాగిస్తున్నారని విమర్శించారు గ్రామాలలో పేదలకు ఉపాధి కల్పిస్తున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి (విబి జీ రాంజీ) కొత్త చట్టంతో పేదలకు ఉపాధి దూరం చేసే కుట్ర చేస్తున్నారని విమర్శించారు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మద్దతు ధర చట్టం చేయాలని రైతుల పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న పోరాటం చేస్తున్న నరేంద్ర మోడీ పట్టించుకోవడంలేదని విమర్శించారు భారత రాజ్యాంగాన్ని రక్షించాలని లౌకిక రాజ్యాంగాన్ని కాపాడాలని అందుకు సిపిఎం పార్టీ సమరశీలంగా పోరాటాలు నిర్వహిస్తున్నది అన్నారు సిపిఎం పార్టీలో నీతికి నిజాయితీకి మారుపేరుగలిగిన వాళ్ళు ఉన్న





సంగతి ఈడి మోడి గ్రహించాలని కోరారు కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ పినరాయి విజయన్ పైన ఈడి దాడులు చేయడం దారుణమని విమర్శించారు సీపీఎం నేతలు మచ్చలేని నాయకులన్నారు దేశంలోనే అత్యంత నిరాడంబరతో నీతి నిజాయితీతో పనిచేస్తున్న నాయకులు మాణిక్ సర్కార్ గతంలో న్రుపెన్ చక్రవర్తి వంటి వాళ్ళు ఎంతోమంది ఉన్నారన్న సంగతి గుర్తించాలన్నారు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలన్నారు పేదల ఉపాధికి గొడ్డలిపెట్టుగా మారిన (విబిజీ రాంజీ చట్టం) అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు నారాయణపేట జిల్లాలో రోడ్లన్నీ ధ్వంసమయాయాన్ని వాటిని బాగు చేయాలని డిమాండ్ చేశారు అంతకుముందు గ్రామములో ర్యాలి నిర్వహించారు ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు గోవింద్ రాజు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు బండమీది బలరాం సిపిఎం మక్తల్ నేతలు భరత్ నర్సింహ బాలు అశోక్ సిపిఎం సోషల్ మీడియా నాయకులు సోఫీ మజార్ సిపిఎం సత్యారం గ్రామ నాయకులు ఆంజనేయులు రమేష్ కవిత మల్లేష్ చంద్రప్ప బుజ్జప్ప వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంస్కృతి ఉత్సవాలు జయప్రదం చేయండి ప్రజానాట్యమడలి

**-నాంపల్లి చంద్రమౌళి ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు**



సామాజిక తెలంగాణ/నాంపల్లి:-
ప్రజానాట్యమండలి ప్రజా సంస్కృతి ఉత్సవాలలో భాగంగా కళాకారుల సర్వే గట్లమల్లేపల్లి, నాంపల్లి వృత్తి కళాకారులని మరియు జానపద కళాకారులని అడిగి పేర్లు నమోదు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ జూన్ 8 నుండి 20 వరకు ప్రజా సంస్కృత ఉత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు అంతరించిపోతున్న జానపద గ్రామీణ కలలను కాపాడుకోవడం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామాన ప్రజా సంస్కృతి ఉత్సవాలు నిర్వహించడం కళాకారుల కర్తవ్యం గా ముందుకెళ్లాలని అదేవిధంగా వృత్తి కళాకారులకు జీవన ఉపాధి కల్పించుట కొరకు కళాకారులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రజా సంస్కృతిక ఉత్సవాలలో జానపద కళాకారులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు కళాకారుల పేర్లు నమోదు చేసుకుని ఆయా గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించాలని కళాకారులందరికి ఏ షరతులు లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని నల్లగొండ జిల్లా కేంద్రంలో మినీ రవీంద్ర భారతి నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కళాకారులు గడ్డం గురుమూర్తి, కప్పెర లక్ష్మయ్య, ఎల్లేష్, సైదులు, యాదగిరి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు

# బడుల మూసివేత ప్రకటనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

**-చింతల లక్ష్మీనారాయణ కార్యదర్శి బాలల హక్కుల పరిరక్షణ వేదిక**



ముహైదరాబాద్, జూన్12, సామాజిక తెలంగాణ :-
రాష్ట్ర ప్రభుత్వం 23,000 సర్కార్ బడులను మూసీవెయాలనే ప్రకటనను తక్షణమే విరమించుకోవాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యదర్శి చింతల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామి లో విద్యకు 15% బడ్జెట్ కేటాయిస్తామని ఇచ్చిన హామీలలో ఇది ఒక్కటీ బడుగు బలహీనవర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం యూ పి ఎ చైర్ పర్సన్ సోనియాగాంధీ గాందీ గారి ఆధ్వర్యం లో 2009లో ఉచిత నిర్భంధ విద్యాహక్కు చట్టం ఏర్పాటు చేసింది. అయిన ఏ ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు పరచడంలో విఫలం అయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్స రాలు గడుస్తున్నా అమలు పరచడంలో విఫలమే గాక ఇచ్చిన హామీని అమలు పరచడంలో పూర్తిగా ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందింది. ఇకనైన బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఉచిత నిర్భంద విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి రాష్ట్రంలో 23,000 ప్రభుత్వ పాఠశాలలను కేవలం 4,000 పాఠశాలలకు కుదీస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వీరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్




నల్లగొండ బ్యూరో, జూన్ 12 (సామాజిక తెలంగాణ )
ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం డిమాండ్ చేసింది. నల్లగొండ లో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం లో నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం తో చర్చించి ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తినిభాస్కర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం, రాష్ట్ర వెబ్ కన్వీనర్ కంచనపల్లివిజయ్‌కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి నంద్యాల నర్సిరెడ్డి, మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాలమురళి, నల్లగొండ రూరల్ శాఖ ప్రధాన కార్యదర్శినిమ్మనగోటి రామకృష్ణ పాల్గొన్నారు.

# సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





నల్లగొండ బ్యూరో, జూన్ 12 (సామాజిక తెలంగాణ )
నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా మంజూరైన రూ.45,25,150 విలువైన 138 చెక్కులను ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలు అనారోగ్యంతో బాధపడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు పెట్టుకున్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసిందని, రామన్నపేట మండలంలో మరో మూడు రోజుల్లో పూర్తవుతుందని చెప్పారు. ఈ ఏడాది రైతులు రికార్డు స్థాయిలో పంట పండించారని, గతంలో ఎన్నడూ లేని విధంగా దిగుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు అయిన మూడు రోజుల్లోపు రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అని అన్నారు. కాళేశ్వరం లేకుండానే ఇన్ని పంటలు పండాయంటే, గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారానే పంటల దిగుబడి పెరిగిందనేది అబద్ధమని రుజువైందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సి.ఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. మరింత మంది పేద ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి సొంతింటి కలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు.సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందుకున్న ప్రతి లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

# ఫీజుల పెంపును ఉపసంహరించుకోవాలి

**-జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ్ కి డీవైఎఫ్ఐ వినతిపత్రం అందజేత**




**నల్లగొండ బ్యూరో, జూన్ 12 (సామాజిక తెలంగాణ )**
టీజీపీఎస్సీ ఉద్యోగ దరఖాస్తుల ప్రాసెసింగ్ ఫీజులను భారీగా పెంచడాన్ని నిరసిస్తూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) ఆర్. దశరథ్ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ, తెలంగాణలో లక్షలాది మంది నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని, అలాంటి పరిస్థితుల్లో టీజీపీఎస్సీ ప్రాసెసింగ్ ఫీజును రూ.200 నుండి రూ.1,000 కు పెంచడం యువతపై అదనపు ఆర్థిక భారం మోపడమేనని అన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, పుస్తకాల కొనుగోలు, ప్రయాణ ఖర్చులు తదితర వ్యయాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఫీజుల పెంపు వల్ల పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువత ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాలు కూడా దెబ్బతింటాయని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డీవైఎఫ్ఐ నాయకులు గుణాలపురి బాలరాజు,బూర్గు గోపి,లింగరాజు,సాయి పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై జైపూర్, కుందారం బిఎల్ఓ,బిఎల్ఏ లకు శిక్షణ

**-2002 ఓటర్ జాబితా పేర్లు తప్పనిసరిగా అందించాలని తహశీల్దార్ వనజారెడ్డి ఆదేశం**





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 12, (సామాజిక తెలంగాణ):**
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఉదయం జైపూర్ రైతు వేదిక వద్ద, మధ్యాహ్నం కుందారం రైతు వేదిక వద్ద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సహాయ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారి జైపూర్ తహశీల్దార్ వనజారెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను పకడ్బందీగా వివరించారు. 2002 ఓటర్ జాబితాలో పేర్లున్న తండ్రి, తల్లి, నానమ్మ, తాతయ్యల పేర్లు, ఓటర్ కార్డు నంబర్లను తప్పనిసరిగా సంబంధిత బిఎల్ఓ కు అందజేసేలా అందరూ సమగ్రంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. 2002 ఓటర్ జాబితా కోసం http://ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో ELECTORAL ROLL OF SIR – 2002 ఆప్షన్ క్లిక్ చేసి, ఆయా పోలింగ్ స్టేషన్ సెలక్ట్ చేసుకోవడం ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. ఈ శిక్షణలో జైపూర్ నాయబ్ తహశీల్దార్ సంతోష్, ఎంపీడీఓ జి. సత్యనారాయణ, బిఎల్ఓ సూపర్‌వైజర్లు తిరుపతి, అపర్ణదేవి, ఉషారాణి, స్వామి, అన్ని గ్రామాల జిపిఓ లు, ఇందారం సర్పంచ్ ఎండీ. ఫయాజ్, మిట్టపెల్లి సర్పంచ్ మనోహర్, ముదిగుంట సర్పంచ్ రవికుమార్, కుందారం సర్పంచ్ కె. వినోద-కిష్టయ్య, కిష్టాపూర్ సర్పంచ్ దుర్గం మహేష్, వేలాల సర్పంచ్ స్వప్న-నగేష్, బెజ్జాల సర్పంచ్ స్రవంతి-రాజనర్సు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మండలంలోని అన్ని బిఎల్ఓ, బిఎల్ఏ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురు స్వామి నగేష్ శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**ఆర్మూర్,జూన్ 12(సామాజిక తెలంగాణ):**
ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో అధికమాసం అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురుస్వామి నగేష్ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. అధికమాసం సందర్భంగా 18 ఏళ్లు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకున్న గురుస్వాముల దంపతులకు నగేష్ శర్మ దంపతులు సన్మానం చేసి ఆశీర్వదించారు. అయ్యప్ప స్వామికి పూజలు చేసి పంచామృతంతో అభిషేకించి హారతి ఇచ్చారు. అయ్యప్ప నామస్మరణతో పాటు గీతాలు పాడారు. ఈ సందర్భంగా మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు అయ్యప్ప స్వామికి పూజలు చేసి గురుస్వామి నగేష్ శర్మ ఆశీర్వాదాలు తీసుకున్నారు. భక్తులు గురుస్వామిని సన్మానం చేసి అధికమాసం కానుకలను అందజేశారు.

# తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసును ఛేదించిన జిల్లా పోలీస్ -ఇద్దరు నిందితుల అరెస్ట్




**నల్గొండ బ్యూరో జూన్ 12 సామాజిక తెలంగాణ**
నల్లగొండ జిల్లా తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కేశరాజుపల్లి శివారులో నిర్మాణంలో వున్న వెంచర్ లో జరిగిన బోథ్ సాయి కుమార్ 27 సం,,లు హత్య కేసులో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 6 గ్రాములు బంగారు ఆభరణాలు, రెండు సెల్ ఫోన్లు చేసుకున్నారు

నిందితుల వివరాలు

1).ఫూర్ఖాన్ ఏ మహేష్,తండ్రి సిధా, వయస్సు 37 సం,,లు, వృత్తి చీరాల వ్యాపారం, నివాసం బదౌత్ గ్రామమ ఁ మండలం, బగపత్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ప్రస్తుతం నటరాజ్ టాకీస్ దగ్గర, మేతర్ కాలనీ, నల్లగొండ టౌన్.

2) ఆరిఫ్, తండ్రి పేరు ఇక్బాల్, వయస్సు 26 సంవత్సరాలు, వృత్తి: చీరల అమ్మకం వ్యాపారం (వీధి వ్యాపారి), నివాసం: బరౌత్ గ్రామం మరియు మండలం, బాఘ్‌పత్ జిల్లా, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం. ప్రస్తుతం చిరునామా: నటరాజ్ టాకీస్ రోడ్, బొట్టుగూడె, మేథర్ కాలనీ, నల్గొండ టౌన్ కేసు వివరాలు ప్రకారం మృతుడు బోథ్ సాయి కుమార్ నల్లగొండ పట్టణ పరిధిలోని గొల్లగూడెం నివాసి. ఇతను గ్రామ దేవతల పండుగలు, ముఖ్యంగా ఎల్లమ్మ పండుగల సందర్భంగా ఆడవేషం ధరించి కొలుపులు చెప్పే వాడు. నిందితుడు ఫూర్ఖాన్‌ఏ మహేష్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవాడు. జీవనోపాధి కోసం నల్లగొండకు వచ్చి చీరెల వ్యాపారం చేస్తూ ఉండేవాడు. ఈ క్రమంలో సాయి కుమార్‌తో పరిచయం ఏర్పడి, ఇద్దరూ అప్పుడప్పుడు కలిసి మద్యం సేవించేవారు. తన చీరల వ్యాపార అవసరాల నిమిత్తం నిందితుడు సాయి కుమార్‌ను రూ.30,000/- అప్పుగా ఇవ్వమని పలుమార్లు అడిగినప్పటికీ, అతను డబ్బులు తనవద్ద లేవు అని తిరస్కరించడంతో నిందితుడు అతనిపై కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో సాయి కుమార్ వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలను దోచుకోవాలనే



ఉద్దేశంతో అతన్ని హత్య చేయాలని నిందితుడు ముందుగానే పథకం రచించాడు. పథకం ప్రకారం తేది 08-06-2026 రోజున ఫూర్ఖాన్ తన సహచరుడు ఆరిఫ్‌తో కలిసి సాయి కుమార్‌ను మద్యం పార్టీ పేరుతో మిర్యాలగూడ రోడ్డులోని కేశరాజుపల్లి శివారులో ఉన్న నిర్మాణంలో ఉన్న వెంచర్ ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ముగ్గురూ కలిసి మద్యం సేవించిన అనంతరం రాత్రి సమయంలో డబ్బులు అప్పుగా ఇవ్వకపోవడం తో గొడవకు దిగారు. ముందుగా రచించిన పథకం ప్రకారం ఫూర్ఖాన్ మరియు ఆరిఫ్ కలిసి సాయి కుమార్‌పై దాడి చేశారు. ఫూర్ఖాన్ సిమెంట్ రాయితో సాయి కుమార్ తలపై బలంగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. హత్య అనంతరం నిందితులు మృతుడి వద్ద ఉన్న బంగారు తాయెత్తు, బంగారు చెవి కమ్మ, ముక్కుపుడకలను తీసుకున్నారు. అనంతరం నిందితులు మృతుడి హోండా ఆక్టివా స్కూటీ మరియు సెల్ ఫోన్ తీసుకొని అక్కడి నుండి పరారయ్యారు. తమపై అనుమానం రాకుండా రక్తపు మరకలు అంటిన బట్టలను దాచిపెట్టి, విజయవాడకు పారిపోయి దోచుకున్న బంగారాన్ని అమ్మేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు సాంకేతిక ఆధారంగా నిందితులను గుర్తించి ఈ రోజు ఉదయం విజయవాడ లో అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండుకు పంపనైనది స్వాధీనం చేసిన వస్తువులు ఒక బంగారు తాయెత్తు – సుమారు 0.391 గ్రాములు ఒక బంగారు ముక్కుపుడక – సుమారు 0.131 గ్రాములులి ఒక బంగారు చెవి కమ్మ – సుమారు 0.163 గ్రాములు (మొత్తం 6 గ్రాముల బంగారం ) సెల్ ఫోన్

ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివ రాం రెడ్డి పర్యవేక్షణలో 2 టౌన్ సీఐ రాఘవరావు ఆధ్వర్యంలో తిప్పర్తి ఎస్. ఐ శంకర్,రూరల్ ఎస్.ఐ సైదా బాబు,ఏ.ఎస్.ఐ అఫ్జల్ హెడ్ కానిస్టేబుల్స్ ,శ్రీనివాస్ రెడ్డి, శ్రీను,కానిస్టేబుల్స్ జానకిరాములు,రాం రెడ్డి, సునీల్, గుర్వా రెడ్డి, రాజు, ముజ్జు, సైదులు, నాగరాజు లను ఎస్పి అభినందించారు.

# వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**-వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు**



**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్**
వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం దోమ మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభల కరపత్రాన్ని విడుదల చేసిన వ్యవసాయ కార్మిక సంఘం సభ్యులు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటయ్య మాట్లాడుతూ జూన్ 20, 21, 22 తేదీలలో మహబూబ్‌నగర్ పట్టణంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలు రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికులు, పేదలు, భూమిలేని కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేయనున్నాయని తెలిపారు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల వ్యవసాయ కార్మికులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న నిరుద్యోగం, పేదరికం, ఆకలి, వ్యవసాయ సంక్షోభం, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచే చర్యలు కార్మికుల జీవితాలను మరింత దుర్భరంగా మార్చాయని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు భూమి, గృహ స్థలాలు, కనీస వేతనం, ఏడాది పొడవునా ఉపాధి, విద్య, వైద్యం అందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోడు రైతులు, కౌలు రైతులు, భూమిలేని వ్యవసాయ కార్మికుల హక్కులను పరిరక్షించాలని కోరారు. తెలంగాణలో దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలపై పెరుగుతున్న దాడులను అరికట్టి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం గతంలో కరువు ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలిచి ఉపాధి హామీ పనిదినాల పెంపు, కరువు పింఛన్లు, భూసమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. రానున్న రాష్ట్ర మహాసభల్లో వ్యవసాయ కార్మికులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృత చర్చలు జరిపి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. ఈ మహాసభలను విజయవంతం చేయడానికి ప్రజలు, ప్రజాసంఘాలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.సత్యయ్య, మండల అధ్యక్షులు కార్యదర్శి పి.రఘురామ్, సీఎహ్.సత్యయ్య, మొగులయ్య, ప్రశాంత్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ప్రభుత్వ బడి భావన కార్యక్రమం

**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్12**
దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి గ్రామ పరిధిలో ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి ప్రభుత్వ బడి అనే భావనతో 100% పూర్వ ప్రాథమిక మరియు ప్రాథమిక తరగతుల్లో చేర్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు కేశవులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దోమ మండల ఎంఈఓ వెంకట్ పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ బడి ఉచిత బడి- అమ్మ ఒడి అంటూ పూర్వ ప్రాథమిక తరగతుల్లో గ్రామంలోని మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని మరియు విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు, అల్పాహారం, రాగిజావా, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోటుబుక్కులు వంటివి ఎన్నో అందిస్తున్న ప్రభుత్వ బడుల్లో మీ పిల్లలను చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల శ్రేయోభిలాషులు, సర్పంచ్ విజయలక్ష్మి వెంకట రాములు ఉప సర్పంచ్ తిరుపతి గారు, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు కేశవులు, ఏఏపిసి చైర్మన్ పద్మ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించండి





**-దోమ మండల ఎంఈఓ వెంకట్, మోత్కూరు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాండు**

**సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్12**
దోమ మండల పరిధిలోని మోత్కూరు గ్రామంలో ఎంపీపిఎస్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి డోర్ టు డోర్ కాన్వాసింగ్ చేపట్టి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న నాణ్యమైన విద్య, మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజన పథకం, డిజిటల్ విద్యా సౌకర్యాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా, ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభమైనట్లు తల్లిదండ్రులకు తెలియజేశారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యను అందించేందుకు ప్రత్యేకంగా ఒక ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ మరియు ఒక ఆయాను ప్రభుత్వం నియమించినట్లు వివరించారు. చిన్నారుల సంరక్షణతో పాటు ఆటల ద్వారా అభ్యాసాన్ని అందిస్తూ వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లి అక్కడ పనిచేస్తున్న కార్మికులు, తల్లిదండ్రులతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను వివరించారు. తమ పిల్లలను సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా మౌలిక సదుపాయాలు, డిజిటల్ విద్య, అర్హత కలిగిన ఉపాధ్యాయులతో బోధన అందిస్తున్నామని చెప్పారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. పాండు మాట్లాడుతూ ఎంపిపిఎస్ మోత్కూరులో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పాఠశాలలో విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభమైన ప్రీ-ప్రైమరీ విభాగం ద్వారా చిన్నారులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని కల్పిస్తున్నామని గ్రామ ప్రజలంతా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. గ్రామ సర్పంచ్ ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యను అభ్యసించడం మనందరి బాధ్యత అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అనేక సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామ ప్రజలు ప్రభుత్వ పాఠశాలలపై విశ్వాసం ఉంచి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. పాఠశాల అభివృద్ధికి గ్రామ పంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## తిరునగరి నరసింహం కు పుట్టిన రోజు శుభాకాంక్షలు

**-తెలిపిన చాత్తాద శ్రీవైష్ణవ భగవద్బంధువులు**




**హైదరాబాద్, జూన్12, సామాజిక తెలంగాణ:-**
చాత్తాద శ్రీవైష్ణవ సంగం అధ్యక్షులు తిరునగరి నరసింహం పుట్టినరోజు సందర్భంగా ఆయనకు సంఘ సభ్యులు భగవద్ బంధువులు హృదయపూర్వక హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ తిరునగరి నరసింహం నిరంతరం భగవద్ బంధువుల శ్రేయస్సు కోసం పరితపిస్తూ అనేక సామూహిక కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తూ అందరిని సుదూర ప్రాంతాలలో ఉన్నటువంటి వారిని సైతం ఒక్క దగ్గరికి చేర్చి స్వయం వరాలు ఏర్పాటు చేసి నేటితరం పిల్లలు వివాహం చేసుకోవడం అనే ప్రక్రియను సులభతరం చేస్తూ సనాతన ధర్మానికి చాత్తాద శ్రీవైష్ణవ ధర్మానికి లోబడి కళ్యాణమస్తు కార్యక్రమాల ద్వారా అనేక జంటలను కలిపిన పుణ్య కార్యసాధకులు అన్నారు శ్రీ వేంకటేశ్వర చాత్తాద శ్రీవైష్ణవ కళ్యాణ వేదిక పేరుతో చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆయన అందరివాడు అయ్యాడని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ నవ వధూవరువులు వారి తల్లిదండ్రులు భగవద్ బంధువులు ఆయన పుట్టినరోజు సందర్భంగా శతాధిక ఆయురారోగ్యాలతో మరిన్ని సేవలను సంఘానికి సమాజానికి చేసేలా ఆశీర్వదించమని భగవంతున్ని వేడుకొనుచూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు

# యుపిహెచ్సి సెంటర్లలో వైద్య పరికరాలు అందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**జూన్ 12 ఎస్ ఆర్ నగర్ (సామాజిక తెలంగాణ)**
యుపిహెచ్సి సెంటర్లలో వైద్య పరికరాలు అందజేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దిశా కమిటీ మెంబర్ శ్యాంసుందర్ గౌడ్, అమీర్పేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కేతినేని సరళ ,మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ కాసాని శ్రీశైలం గౌడ్, అమీర్పేట్ డివిజన్ ప్రెసిడెంట్ పవన్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు తదితరులు ఉన్నారు, ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోదీ దేశ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తయింది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యధిక కాలం దేశానికి సేవలు అందించిన ప్రధాన సేవకుడిగా, ఆయన దేశ ప్రజలతో పాటు ప్రపంచ దేశాల మన్ననలను పొందారు. ఈరోజు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు ప్రధానమంత్రి గారిని ఆశీర్వదిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల అధినేతలు సైతం, ఆయన భారతదేశానికి సుదీర్ఘకాలం అందించిన సేవలను అభినందిస్తున్నారు. ఈరోజు సనత్‌నగర్ మరియు అమీర్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో (PHC) భారతీయ జనతా పార్టీ ద్వారా అనేక రకాల ఆధునిక వైద్య పరికరాలను (Equipment) అందించే కార్యక్రమాన్ని చేపట్టాము. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని ప్రాథమిక వైద్యశాలల్లో వరుసగా ఈ పరికరాలను అందజేసే ప్రక్రియను కొనసాగిస్తున్నాం. ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో రోగుల సౌకర్యార్థం మా ఆధ్వర్యంలోనే షెడ్లను వేయించడం జరిగింది. ఇప్పుడు వైద్య పరికరాలతో పాటు ఆయా ఆసుపత్రులలో ఎదురవుతున్న టాయిలెట్స్ మరియు తాగునీటి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నాము. ఇందులో భాగంగానే ఈరోజు ఇక్కడ వాటర్ కూలర్‌ను కూడా ఏర్పాటు చేశాము. గుండె



జబ్బుల నిర్ధారణ పరీక్షల పరికరాలు, కంటి పరీక్షల కోసం ఐ టెస్టింగ్ మెషీన్ వంటి మరెన్నో ఆధునిక వైద్య పరికరాలను ఈ ఆసుపత్రులకు అందించాము. ఆరోగ్య రంగంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు - అభివృద్ధి పనులు నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు, ముఖ్యంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల ఉచిత వైద్యం అందించేలా "ఆయుష్మాన్ భారత్" పథకాన్ని తీసుకువచ్చారు. దీంతో పాటు, మన హైదరాబాద్ నగరంలో ఉన్న ESI మెడికల్ కాలేజీ ఙ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భువనగిరి (బీబీనగర్) దగ్గర ఉన్న ఎయిమ్స్ (AIIMS) హాస్పిటల్ ఈ రెండు ప్రధాన వైద్య సంస్థలను మోదీ గారు ఎంతగానో అభివృద్ధి చేశారు. ఈ రెండింటిలోనూ మెడికల్ కాలేజీలు కూడా నడుస్తూ విద్యార్థులకు సేవలు అందిస్తున్నాయి. ప్రస్తుతం మన ESI ఆసుపత్రిని గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులతో పోల్చి చూస్తే.. ఇక్కడికే ప్రతిరోజు అత్యధిక సంఖ్యలో ఓపి (OP) పేషెంట్లు వస్తుంటారు. ముఖ్యంగా కార్మికులకు, ఉద్యోగాలు చేసే మధ్యతరగతి పేద ప్రజలందరికీESI ద్వారా అద్భుతమైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. అలాగే బీబీనగర్ ఎయిమ్స్ (AIIMS) ఆసుపత్రిలో నిర్మాణ పనులు జరుగుతున్నప్పటికీ, సమాంతరంగా అన్ని విభాగాల నిపుణులైన డాక్టర్లను నియమించి, అన్ని రకాల చికిత్సలను అందుబాటులోకి తెచ్చాము. గత వారమే నేను స్వయంగా అక్కడికి వెళ్లి పనులను సమీక్షించాను. ప్రస్తుతం 90 నుండి 95 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన నిర్మాణ పనులను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేసి, వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చి నెలలో గౌరవ ప్రధానమంత్రి చేతుల మీదుగా ఈ ఎయిమ్స్ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో తెలంగాణ ప్రజలకు అంకితం చేయబోతున్నాము. అదేవిధంగా, ESI ఆసుపత్రిలో కొత్తగా నిర్మించిన ఓపి బ్లాక్ (OP Block) ను కూడా త్వరలోనే ప్రారంభిస్తాము. ఇది కాకుండా, సుమారు 1000 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అక్కడ అదనపు భవనాలు, హాస్టల్ వసతులు మరియు బెడ్ల సంఖ్యను పెంచి, ఈ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను మరింత ఆధునీకరించే కార్యక్రమాన్ని చేపడుతున్నాము

## అమ్మకపేట శివారులో వ్యక్తి మృతి కేసు నమోదు



**జగిత్యాల సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మకపేట గ్రామ శివారులో ఆర్మూర్ పట్టణానికి చెందిన ఎస్‌డీ హాజీ (32) మృతిచెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఎస్‌డీ హాజీ ఈ నెల 5న మోర్తాడు గ్రామంలో పెయింటింగ్ వర్క్ కోసమని తన స్నేహితులతో కలిసి మోర్తాడ్‌కు వచ్చి పెయింటింగ్ వేస్తుండగా, ఈ నెల 8న వారు ఉన్న స్థలం నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. అతని కోసం గాలిస్తుండగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చినట్లు తెలిసింది. ఈ నెల 11న అమ్మకపేట గ్రామ శివారులోని పరంపోగు గుట్ట వద్ద మృతుడు చనిపోయి ఉన్నాడని అమ్మకపేట గ్రామానికి చెందిన ఎండి రంజాన్, పద్దం వెంకటేష్‌లు పొలం పనులకు అటువైపు వెళ్లి చూసి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుడి అన్న ఎస్‌డీ ఇర్ఫాన్ (36) తన తమ్ముడు హాజీకి మూర్ఛ వ్యాధి ఉందని, వడదెబ్బ కారణంగా గానీ, మూర్ఛ వ్యాధి వల్ల గానీ, మరే ఇతర కారణాల వల్ల గానీ మరణించి ఉండొచ్చని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

# పెంజర్లలో సింగిల్ మోటార్ ఏర్పాటు

**-ఊరి ప్రజల నీటి ఎద్దడి తీర్చడమే నా లక్ష్యం**
**-మాట ఇచ్చినట్లే నీళ్లు తాపుతానన్న పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్**



**సామజిక తెలంగాణ. షాద్ నగర్**
పెంజర్ల, గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూడడమే తన ప్రధాన లక్ష్యమని సర్పంచుల సంఘం అధ్యక్షులు, పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. పెంజర్ల గ్రామంలో నెలకొన్న నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని సింగిల్ మోటార్ ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు నీటి ఇబ్బందులు తలెత్తకూడదని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలకు "నీళ్లు తాపుతాను" అని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అవసరమైన చోట వెంటనే పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వేసవి కాలంలో నీటి అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకుంటూ గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకనపల్లి సహదేవ్, ఈ. అశోక్, సిబ్బంది అజ్జు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 14న ఎస్ బి హెచ్ కాలనీలో నగర సంకీర్తన




**జహీరాబాద్, సామాజిక తెలంగాణ ప్రతినిధి,జూన్ 12:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలోఎస్ బి హెచ్ కాలనీలోని హనుమాన్ మందిరం ప్రాంగణం లో ఈ నెల 14న ఉదయం 6 గంటలకు 211 వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, కృష్ణ భక్తి పూర్వక కీర్తనలు, సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు, అక్షయ పాత్ర నిర్వహణ బాధ్యులు విభీషణ్ దాస ప్రభుజీ ద్వారా భగవద్గీత కర్మ యోగం లోని శ్లోకాలపై చర్చ, నర్సింహా ఆరతి అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు. అదేవిధంగా వచ్చే నెల 18 న జహీరాబాద్ లో, వచ్చే నెల 26న హుగ్గెల్లి లో నిర్వహించతలపెట్టిన జగన్నాథ్ రథ యాత్రకు సంబంధించి సమావేశం జరుగుతుందని వెల్లడించారు. వైష్ణవ భక్తులందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి సంకీర్తన మహా యజ్ఞంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## సుమన్ రెడ్డి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు‌ మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 12.

చౌటుప్పల్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు, చౌటుప్పల్ మాజీ సర్పంచ్, చింతల భూపాల్ రెడ్డి గారి తమ్ముడు చింతల సుమన్ రెడ్డి అకాల మరణం సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం రోజున సుమన్ రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి అంతిమయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకుడిగా సుమన్ రెడ్డి గుర్తింపు పొందారని కొనియాడారు. కార్మికుల, రైతుల, పేద ప్రజల, హక్కుల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. చౌటుప్పల సిపిఎం పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై ఉద్యమాల నిర్మాణానికి సుమన్ రెడ్డి విశేష కృషి చేశారని, ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. ఈ అంతిమయాత్రలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు, సిపిఎం పార్టీ చౌటుప్పల మున్సిపల్ కార్యదర్శి, గోశిక కరుణాకర్, నాయకులు మేక అశోక్ రెడ్డి, యాదిరెడ్డి, చింతల దామోదర్ రెడ్డి, అవ్వారి రామేశ్వరి ,బత్తుల శ్రీశైలం, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, గోపగోని లక్ష్మణ్ , ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, ఉష్కాగుల రమేష్, గుజ్జుల సురేందర్ రెడ్డి, వీసం విజయ రెడ్డి, చింతల మధుసూదన్ రెడ్డి, కలకుంట్ల శివ, కామిశెట్టి ప్రభాకర్, పల్చం రాములు, మీసం చంద్రారెడ్డి, పాల్గొనడం జరిగింది

## 8వ రోజుకు చేరుకున్న భవన నిర్మాణ కార్మిక సంఘం నిరవధిక సమ్మె తమ సమస్యను పరిష్కరించాలని ఆర్డీవోకు వినతి






సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 12

చౌటుప్పల పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం 8వ రోజు నిరవధిక సమ్మె కార్మికులు మరియు మహిళా కార్మికులు విజయవంతం చేసినారు. ఈ సమ్మెకు మద్దతుగా ఐ ఎన్ టి యు సి నాయకులు ఐఎన్టియుసి అనుబంధ సంఘం రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... కార్మికుల కొరకు పోరాడిన హక్కులను ప్రభుత్వం పరిష్కరించాలని తెలిపారు అదేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్మికులు తమ డిమాండ్లని లిఖితపూర్వకంగా చౌటుప్పల్ విడతపత్రం అందజేశారు మరియు ఎమ్మార్వో గారికి అందజేశారు. ఆర్డీవో గారు మాట్లాడుతూ... మీ డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భావన నిర్మాణ కార్మికులు గుండా బోని రాములు ,బొల్లమోని నరసింహ, చుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నెల్లికంటి నరసింహ ,ఒగ్గు యాదయ్య, కడప నరసింహ, కడుపు లింగస్వామి, పగిళ్ల రాజు, బక్క కిషన్, పిట్టల దుర్గయ్య, గజ్జల రాజు, నెగరికంటి సుక్కయ్య, బిక్షపతి, రమణ, వెంకటేశం, వీర రమేష్, నందగిరి వెంకటయ్య, ఎర్నా లింగస్వామి, దొనకొండ పాపయ్య, సుభాష్, మల్లయ్య, సుభాన్, దొడ్డి వెంకటేశం, వీర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పార్య పుస్తకాల
# పంపిణీ కార్యక్రమం

**- కొండాపూర్ మండలంలోని వివిధ పారశాలలకు నేడు మండల విద్యాశాఖ అధికారి దశరథ్ ఆధ్వర్యంలో ఉచిత పార్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.**



సంగారెడ్డి జిల్లా 12, జూన్ ( సామాజిక తెలంగాణ ).

శుక్రవారం రోజున తొగర్ పల్లి ఉన్నత పారశాల, అనంత సాగర్ ఉన్నత పారశాల, మారేపల్లి ఉన్నత పారశాల, గుంతపల్లి ప్రాథమికోన్నత పారశాల, మరియు తొగర్ పల్లి ప్రాథమిక పారశాల లకు పార్య పుస్తకాల పంపిణీ జరిగినట్టు మండల విద్యాధికారి తెలియజేశారు. పార్యపుస్తకాలు తీసుకెళ్ళని ఖూూ మరియు ఉన్నత పారశాలల ప్రధానోపాధ్యాయులు ఈరోజు సాయంత్రం ఐదు గంటల వరకు పార్యపుస్తకాలు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి ప్రధానోపాధ్యాయులు సంజీవ్ రావు, అనంతసాగర్ పారశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య యాదవ్, ఖూూ గుంతపల్లి ప్రధానోపాధ్యాయులు వటపత్ర సాయి, ఉపాధ్యాయులు రఘునాథ్, రాఘవేందర్ రెడ్డి, వీxూ అనంతయ్య మరియుజ=ా లు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం:ఎమ్మెల్యే గాంధీ

**-ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులలో వేగం పెంచాలి పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.**



కూకట్పల్లి సామాజిక తెలంగాణ.

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజులరామరం వరకు చేపడుతున్న వయా ఎల్లమ్మబండ ప్రధాన రహదారి లో జరుగుతున్న 100 ఫీట్ రోడ్డు విస్తరణ పనులను మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన గౌరవ పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ .ఈ సందర్బంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉషముళ్ళపూడి కమాన్ నుండి గాజుల రామరం వెళ్లే రోడ్డు వయా ఎల్లమ్మబండ రోడ్డు నిత్యం ట్రాఫిక్ సమస్య తో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని ,ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై 100 ఫీట్ రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగినది అని ,దానిలో భాగంగా తీసుకోవాల్సిన చర్యల పై గతంలో అధికారులతో కలిసి ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తీ వరకు పాదయాత్ర గా స్వయంగా నడుచుకుంటూ వెళ్లడం జరిగిన సంగతి విదితమే అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. 100 ఫీట్ రోడ్డు విస్తరణలో ఉన్న అడ్డంకులను తొలగిస్తూ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించి, ప్రణాళిక ను రూపొందించి రోడ్డు విస్తరణ పనులు వెంటనే చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, రోడ్డు మధ్యలో వచ్చిన బండ రాళ్ళ ను తొలగించడం జరుగుతుంది అని, రోడ్డు విస్తరణ పనుల వలన మంచి నీటి పైప్ లైన్ పగిలిపోవడం జరిగినది అని, మంచి నీటి పైప్ లైన్ పనులు వెంటనే పునరుద్ధరణ చేపట్టడం జరిగినది అని , రోడ్డు విస్తరణలో అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం జరిగినది అని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని, రోడ్డు విస్తరణ పనులు యుద్ధప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, రోడ్డు విభాగిని పనులు నాణ్యత ప్రమాణాలు తో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని , నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, అధికారులనుయూ పి ఏ సి చైర్మన్ గాంధీ అదేశించడం జరిగినది. ఉషముళ్ళపూడి కమాన్ నుండి సిక్కుల బస్తి వరకు ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాలను స్థాన భ్రంశం చేపట్టడం జరిగినది అని, అదేవిధంగా రోడ్డు డివైడర్ మధ్యలో సుందరికరణ పనులు చేపట్టాలని.ఎల్లమ్మబండ రోడ్డు లో తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది కావున విస్తరణ పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని మరియు రోడ్డుల విస్తరణ పనులు పై అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగినది. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,రోడ్డు మధ్యలో అడ్డంకిగా ఉన్న ఎలక్ట్రికల్ స్థంబాలను త్వరితగతిన స్థాన భ్రంశం చేయాలని, 100 ఫీట్ రోడ్డు విస్తరణ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని,ఈ100 ఫీట్ రోడ్డు విస్తరణ వలన ప్రజలకు సమయం ,ఇంధనం ఆదా అవుతుంది అని,మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది.,ట్రాఫిక్ సమస్య నివారణకై , నాణ్యమైన ,మన్నిక గల రోడ్లను నిర్మిస్తామని , ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది .ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ చెప్పడం జరిగినది. 100 ఫీట్ రోడ్డు విస్తరణ పై అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగినది అని,ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# కొల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**-మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి**

**-మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**







వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

కొల్లాపూర్ నియోజకవర్గ కేంద్రంలో మహబూబ్ ఫంక్షన్ హాల్ లో టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్, ముఖ్య కార్యకర్తల సమావేశం, సభ్యత్వ నమోదు కార్యక్రమం మరియు ఎస్.ఐ.ఆర్ పై అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి, వివిధ మండలాల, వివిధ గ్రామాల, పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సమావేశంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో కార్యకర్తల పాత్ర వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత వేగవంతం చేసి ప్రతి గ్రామంలో పార్టీ సభ్యుల సంఖ్యను పెంచాలని నాయకులు పిలుపునిచ్చారు. అదే విధంగా ఎస్ఐఆర్ కార్యక్రమంపై కార్యకర్తలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు నమోదు అయ్యేలా చూడడం, తప్పులు సవరించడం, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు మరియు తొలగింపుల ప్రక్రియపై వివరించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించి ప్రతి అర్హుడిని ఓటరుగా నమోదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలే వెన్నెముక అని పేర్కొన్నారు. ప్రభుత్వం అవలంబిస్తున్న, ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను మరిచి మోసపూరిత మాటలు నమ్మి అధికారంలోకి వచ్చిన ప్రజలకి ఇచ్చి నా హామీలు నెరవేర్చకపోవడం ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణి ప్రజల్లో వివరించడం ఇచ్చిన హామీలు అమలు చేయక పోవడం వంటి అంశాలను వివిధ గ్రామాలలో, మండలాలలో, కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడగా, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ నియోజక వర్గం లోని అన్ని గ్రామాల కార్యకర్తలు, మరియు అన్ని మండలాల ముఖ్య నాయకులు, తాజా, మాజీ, ప్రజా ప్రతినిధులు బూతు లెవల్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది.

# కాంగ్రెస్ నేతలూ, మానండి కారు కూతలు

**-లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుని అధ్యయనం చేయడానికే అరుణమ్మ వచ్చింది**

**-ప్రాజెక్ట్ డిపిఆర్ తప్పిదాల వల్ల 'హోదా' సాధ్యం కాదని స్పష్టం చేసింది**

**-ప్రాజెక్టుపై చిత్తశుద్ధి ఉంటే ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పండి**

**-విమర్శలు మాని ఇచ్చిన హామీలు అమలు చేయండి**

**-కేంద్ర నిధులతోనే గ్రామాల అభివృద్ధి గ్రామాలలో సర్పంచుల గౌరవాన్ని కాపాడుతుంది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాదా**

**-స్థాయి మరిచి అరుణమ్మను విమర్శించడం తగదు**

**-కొందుర్గు కాంగ్రెస్ నాయకులకు బిజెపి నాయకుల హితవు**



సామజిక తెలంగాణ. షాద్ నగర్

ఇటీవల వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనేందుకు కొందుర్గు ఉమ్మడి మండలానికి విచ్చేసిన పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ గారు మొదటిసారి లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన తర్వాత కొందుర్గు మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా చేపట్టనున్న లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు గురించి కూలంకషంగా వివరించడం జరిగింది. 2013 సంవత్సరంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి తాను మంత్రిగా ఉన్నప్పుడే జీవోలు ఇప్పించడం జరిగిందని, ఆ తర్వాత ఏర్పడిన టిఆర్ఎస్ ప్రభుత్వం డిపిఆర్లు మార్చి ప్రాజెక్టు చేపట్టిందని, డిపిఆర్లలో పలు రకాల మార్పులు చేయడం వల్ల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇవ్వడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. దీనిని గ్రహించని స్థానిక కాంగ్రెస్ నాయకులు తమ స్థాయిని మించి మాట్లాడడం సమంజసం కాదని బిజెపి సీనియర్ నాయకులు మంగన్నగారి బలవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకులు కారు కూతలు మాని జాతీయ హోదా అంటే ఏమిటో అర్థం తెలుసుకోవాలని సూచించారు. ఆరు గ్యారెంటీల పేరుతో అడ్డగోలు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయక బిజెపిని విమర్శించడం ఆకాశంపై ఉమ్మి వేయడమే అని అన్నారు. విమర్శలు మాని ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి అంతా కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధుల ద్వారానే అని పేర్కొన్నారు. గ్రామాల పట్ల చిత్తశుద్ధి ఉంది కాబట్టే కేంద్ర బిజెపి ప్రభుత్వం సకాలంలో నిధులు మంజూరు చేసి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని పేర్కొన్నారు మండలంలో చేపడుతున్న గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాల నిధులు కేంద్ర ప్రభుత్వానివి కావా? అని ప్రశ్నించారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు. అభివృద్ధి కోసం ఎంపీ గారితో కలిసి ముందుకు సాగాలే తప్ప, ఏదో ఎంపీ గారు మండలానికి వచ్చినందుకు తూతూ మంత్రంగా ప్రెస్ నోట్ రాసి ఎంపీ గారి మీద బురద చల్లాలని చూస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు. జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకుల మాటలు దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉందని ముందు 6 గ్యారంటీల ముచ్చట తేల్చాలని, ఖరీఫ్ వచ్చిన యాసంగి రైతు భరోసాకు దిక్కు లేదని, మా నాయకులను విమర్శించే ముందు యాసంగి, ఖరీఫ్ రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేయాలని, 18 ఏళ్లు నిండిన మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయల మహాలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని, పెంచుతామన్న పెన్షన్ 4000 డబ్బులు పెంచి సకాలంలో అవ్వతాతలకు అందించాలని, ప్రభుత్వం కౌలు రైతులకు ఇస్తామన్న 12 వేల రూపాయలు వెంటనే జమ చేయాలని సూచించారు. మీ ప్రభుత్వ తప్పిదాలను ఎండగట్టడం, మీ నాయకులను విమర్శించడం మాకు పెద్ద విషయం కాదని, మా పార్టీ మాకు సంస్కారం నేర్పించిందని అన్నారు. పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ, గ్రామాలలో సర్పంచులు గౌరవంగా తలెత్తుకొని తిరిగేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చూసుకుంటుందని, ప్రస్తుత సర్పంచులఅ ఆరు నెలల పదవీకాలంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి కూడా గ్రామపంచాయతీ ఖాతాలలో జమ కాలేదని, వచ్చే ప్రతి పైసా కేంద్ర ప్రభుత్వం ద్వారానే వస్తుందని అన్నారు. అరుణమ్మ పై విమర్శలు చేసిన కాంగ్రెస్ నాయకుల గ్రామాలలో గ్రామపంచాయతీ ఖాతాల స్టేట్మెంట్లు చూసి మాట్లాడాలని అన్నారు. విమర్శలు చేయాలంటే మీకంటే ఎక్కువ చేయగలమని, వాస్తవాలను గ్రహించి మాట్లాడాలని, స్థాయిని మించి మాట్లాడకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సున్నాల అంజయ్య, చంద్రశేఖర్ చారి, నరసింహారెడ్డి, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంకు

**-బయలుదేరిన చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**-మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి**


**-ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**



వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణ

చిన్నంబావి మండలం లోని వివిధ గ్రామాల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి చిన్నంబావి మండలంలోని వివిధ గ్రామాల నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు బయలుదేరడం జరిగింది. చిన్నంబావి మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి మరియు మండల సర్పంచులు, వెల్గొండ సర్పంచ్ శరత్ రెడ్డి, చెల్లెపాడ్ సర్పంచ్ నర్సింహా, అయ్యవారిపల్లి సర్పంచ్ పద్మమ్మ శేఖర్ యాదవ్, చిన్నమరుర్ సర్పంచ్ శంకర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించి కొల్లాపూర్ బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్నరెడ్డి, ఈదన్న యాదవ్, మాజీ సర్పంచ్ రంజిత్ కుమార్, వడ్డేమాన్ రామకృష్ణ, అయ్యవారిపల్లి ఉప సర్పంచ్ లింగరాజు, చిన్నంబావి ఉపసర్పంచ్ బుచ్చన్న, తగరం కురుమయ్య, డేగ సేకర యాదవ్, మాజీ ఉపసర్పంచ్ ఆనంద్ యాదవ్, గూడెపు శివారెడ్డి, గుండా వెంకటస్వామి, మాజీ సర్పంచ్ మద్దిలేటి నాయుడు, బోయ శంకర్ నాయుడు, మాజీ ఉపసర్పంచ్ గొల్ల బాల పీరు, కేతపాగ సుధాకర్ సుధాకర్, పేరుమల ప్రకాష్, నిరంజన్ రెడ్డి, మహేష్, మని నాయుడు, సంకటి మద్దిలేటి, సంపంగి మద్దిలేటి, కానుగల రాజు, మండల సీనియర్, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ముఖ్య కార్యకర్తల సమావేశానికి బయలుదేరారు.

## ఈనెల 14న యాదవుల దిశ - దశ మీటింగ్ విజయవంతం చేయాలని యాదవులకు పిలుపునిచ్చిన భేరి రామచందర్ యాదవ్



కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ.

సమైక్య యాదవుల ఐక్యత స్వాభిమానం సాధికారత కోసం నిర్వహిస్తున్న యాదవ దిశ దశ మీటింగ్ కొరకై యాదవ ముద్దు బిడ్డలందరినీ సాధరంగా ఆహ్వానిస్తున్న యాదవ ముద్దుబిడ్డ భేరి రామచందర్ యాదవ్.ఈ సమావేశం లో మన ప్రముఖ డిమాండ్లు జనాభా నిష్పత్తి అనుగుణంగా రిజర్వేషన్లు, విద్యారంగంలో ప్రత్యేక అవకాశాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లో ఉపాధి అవకాశాలు, పాల పశుసంవర్ధక రంగాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, యాదవ యువతకు నైపుణ్యాభివృద్ధి స్వయం ఉపాధి పథకాలు, యాదవ సమాజ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ .ఈ సమావేశానికి యాదవ యువతీ యువకులు విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులు రైతులు పశు పోషకులు మేధావులు అధ్యాపకులు ప్రొఫెసర్లు న్యాయవాదులు వైద్యులు కళాకారులు ప్రజాప్రతినిధులు మరియు అన్ని రంగాల్లో పనిచేస్తున్న యాదవ సోదర సోదరీమణులందరు ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశ కార్యక్రమాన్ని జూన్ 14,2026 ఆదివారం ఉదయం తొమ్మిదిన్నర గంటలకు సూర్య లోక్ కాంప్లెక్స్ అబిడ్స్ హైదరాబాద్ నిర్వహించబడును. ఒక యాదవుడు వస్తే ఒక వ్యక్తి అదే అందరూ యాదవులు వస్తే ఒక శక్తి. రండి కదలిరండి కలిసి పోరాడుదాం కలిసి సాధించుకుందాం. మన ఐక్యత మన బలం . సంప్రదించవలసిన నెంబర్లు 9 4 9 3 4 7 3 8 5 5,
91 77606210, 9963 603683

## నూతన స్కూల్ మార్ట్ ( స్కూల్ డ్రెస్ ) షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి



జోగులాంబ గద్వాల జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక )జూన్ 12 :

గద్వాల జిల్లా కేంద్రంలో కృష్ణవేణి చౌక్ నందు నూతన స్కూల్ మార్ట్ ( స్కూల్ డ్రెస్ ) షాప్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.ఎమ్మెల్యే గారికి షాప్ యజమాని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం షాప్ లోని వస్తువులను పరిశీలించిన ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి షాప్ యజమాని రాజు కు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహులు యాదవ్, జెడ్పీ మాజీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ జిల్లా సర్పంచ్ సంఘ అధ్యక్షుడు రాజశేఖర్,కౌన్సిలర్స్ ఎం.కె.సత్యం,చంద్రశేఖర్, రామలింగేశ్వర్ కాంప్లే,మాజీ కౌన్సిలర్ నరహరి గౌడ్ నాయకులు బండి సుదర్శన్ , రిజ్వాన్, మైలగడ్డ చంద్రశేఖర్ కురుమన్న, హనుమంతు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలు వాళ్ల సమస్యలేకె మా మొదటి ప్రాధాన్యత

**-సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు తలకొండపల్లి**

**-సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్**



సామజిక తెలంగాణ

.తలకొండపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పరిశుద్ధ నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ డ్రైనేజీ పూడికతీక పనులను గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ గారు స్వయంగా పనులను ఎక్కడ నీటి నిల్వలు లేకుండా తీసుకుంటున్నారు. గ్రామంలోని ప్రధాన విధులు, కాలనీలో డ్రైనేజీలలో పేరుకు పోయినా మురుగు, చెత్తను తొలగిస్తూ పరిశుద్ధ్య కార్మికులతో కలిసి పనులు నిర్వహిస్తున్నారు. వర్షంకాలం దృష్ట్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తూ చర్యలు చెప్పటారు ప్రజలు కూడా చెత్తను డ్రైనేజీల్లో వేయకుండా సహకరించాలని కోరారు స్థానిక సర్పంచ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు అభినందిస్తున్నారు

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి - ఐఎన్టియుసి డిమాండ్



సామాజిక తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా,
చౌటుప్పల్ మున్సిపాలిటీ న్యూస్, జూన్ 12

చౌటుప్పల్ కేంద్రంలో నారాయణపురం మరియు చౌటుప్పల్ మండలాల భవన నిర్మాణ కార్మికుల నిరవధిక సమ్మె శిబిరాన్ని ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోయ రామ్ చందర్ గారు సందర్శించి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గార్ల దృష్టికి తీసుకు వెళ్లి సమస్యలను పరిష్కారం అయ్యే విధముగా కృషి చేస్తామని అన్నారు.భవన నిర్మాణ కార్మికులందరూ పార్టీలకు అతీతంగా, సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా, సమైక్యంగా, కలిసికట్టుగా ఉండి ఉమ్మడి కార్యాచరణతో పోరాటం చేయాలని, ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య, ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా, ఐఎన్టీయూసీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్, చౌటుప్పల్ చిరు వ్యాపారుల అధ్యక్షులు బోదుల యాదగిరి తదితరులు భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావం తెలపడం జరిగినది.

# లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టుపై రాజకీయ

**- కాంగ్రెస్ విమర్శలకు బీజేపీ నేతల కౌంటర్**
**“అరుణ ప్రాజెక్టు అధ్యయనానికే వచ్చారు..**
**-విమర్శలు మాని హామీలు అమలు చేయండి”**



షాద్‌నగర్( సామాజిక తెలంగాణ) జూన్ 12 : లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు అంశంపై కాంగ్రెస్, బీజేపీ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. పాలమూరు ఎంపీ డీకే అరుణ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించి చేసిన వ్యాఖ్యలపై కొందుర్గు కాంగ్రెస్ నాయకుల విమర్శలను బీజేపీ నేతలు ఖండించారు. బీజేపీ సీనియర్ నాయకుడు మంగన్నగారి బలవంత్ రెడ్డి మాట్లాడుతూ.. డీకే అరుణ ప్రాజెక్టు పరిస్థితిని అధ్యయనం చేసేందుకే వచ్చారని, ప్రాజెక్టు డీపీఆర్‌లలో జరిగిన మార్పుల కారణంగానే జాతీయ హోదా సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారని తెలిపారు. ప్రాజెక్టుపై చిత్తశుద్ధి ఉంటే పూర్తి చేసే గడువును ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టకుండా విమర్శలు చేయడం సరికాదని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధుల పాత్రను గుర్తించాలని సూచించారు. కొందుర్గు మండల బీజేపీ అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంత రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులకు కేంద్ర నిధులే ఆధారమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, మహిళా సమాఖ్య భవనాలకు వస్తున్న నిధులపై కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు ఎదిర రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా, మహిళలకు ఆర్థిక సాయం, పెన్షన్ల పెంపు వంటి హామీలను నెరవేర్చాలని అన్నారు. పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సహకరిస్తోందని, సర్పంచుల గౌరవాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఎంపీ డీకే అరుణపై విమర్శలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సున్నాల అంజయ్య, చంద్రశేఖర్ చారి, నరసింహారెడ్డి, యాదయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు..

# షాద్‌నగర్‌లో నకిలీ పత్తి విత్తనాల కలకలం

**-22.8 కిలోల విత్తనాలు స్వాధీనం**
**ప్రధాన సూత్రధారి కోసం పోలీసుల గాలింపు..**
**- షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్-1986, సీడ్స్ యాక్ట్-1966 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు**

షాద్‌నగర్, (సామాజిక తెలంగాణ) జూన్ 12: రంగారెడ్డి జిల్లా ఫరూఖ్‌నగర్ మండలం లాల్‌సింగ్ తండాలో నిషేధిత పత్తి విత్తనాల అక్రమ నిల్వ వెలుగులోకి వచ్చింది. వ్యవసాయ శాఖ అధికారులు, షాద్‌నగర్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడిలో భారీగా హెచ్ టి కాటన్ / బిజీ-III రకం నిషేధిత పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు జిల్లేడు చౌదరిగూడెం మండల వ్యవసాయ అధికారి, ఫరూఖ్‌నగర్ మండల ఇన్‌చార్జ్ ఐదలాపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ బొడ్డు వినయ్, షాద్‌నగర్ పోలీస్ సిబ్బంది కలిసి లాల్‌సింగ్ తండాలోని ఓ ఇంటిపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.



పోలీసులు సీజ్ చేసిన పత్తి విత్తనాలు

ఈ తనిఖీల్లో ఇంట్లో దాచిన 52 సిల్వర్ కలర్ ప్యాకెట్లు గుర్తించారు. ఒక్కో ప్యాకెట్ సుమారు 438 గ్రాముల బరువుతో ఉండగా, మొత్తం 22.8 కిలోల విత్తనాలు లభ్యమయ్యాయి. ప్యాకెట్లపై ఎలాంటి కంపెనీ పేరు, విత్తన రకం వివరాలు లేకపోవడం గమనించారు. విచారణలో ఇంట్లో విత్తనాలు నిల్వ ఉంచిన పల్త్యావత్ కవిత.. కొందుర్గ్ మండలం పాత అగిర్యాల గ్రామానికి చెందిన అగిర్యాల రాజేశ్వరి వద్ద తాను పనిచేస్తున్నట్లు తెలిపినట్లు అధికారులు వెల్లడించారు. రాజేశ్వరి సూచనల మేరకే విత్తనాలను ఇంట్లో దాచినట్లు చెప్పినట్లు పేర్కొన్నారు. స్వాధీనం చేసుకున్న విత్తనాల్లో నమూనాలను ల్యాబ్ పరీక్షలకు పంపించారు. మిగిలిన విత్తనాలను తదుపరి చర్యల కోసం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై వ్యవసాయ అధికారి ఫిర్యాదు మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 490/2026 కింద బీఎన్ఎస్ 318(4), ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్-1986, సీడ్స్ యాక్ట్-1966 తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి అగిర్యాల రాజేశ్వరి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆమెను అదుపులోకి తీసుకుంటే అక్రమ విత్తనాల సరఫరా వెనుక ఉన్న మరిన్ని వివరాలు బయటపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. నిషేధిత, నకిలీ విత్తనాల విక్రయాలు లేదా నిల్వలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు..

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**-మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పాలమూరు-రంగారెడ్డి**
**-దిండి ఎత్తిపోతల పథకాల పురోగతిపై కమిషనర్ సమీక్ష రంగారెడ్డి**




బ్యూరో( సామాజిక తెలంగాణ) జూన్ 12: సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాసం, పరిహారం చెల్లింపుల ప్రక్రియలను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని రెవెన్యూ పునరావాసం, పునర్‌ఉపాధి మరియు భూసేకరణ (R&R & LA) కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు కలెక్టరేట్‌కు విచ్చేసిన కమిషనర్ శ్రీ కె. శివకుమార్ నాయుడుకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) అనంత్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏఓ) సునీల్ ఘన స్వాగతం పలికారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, దిండి ఎత్తిపోతల పథకం తదితర ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పురోగతిని సమీక్షించారు. భూసేకరణ, అవార్డుల జారీ, పరిహారం చెల్లింపులు, పునరావాస చర్యలు, పెండింగ్ కేసుల పరిష్కారం తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కందుకూరు, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ల ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, ఆమనగల్లు, మాడ్గుల్ తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఘన వీడ్కోలు సన్మానం



దౌల్తాబాద్, జూన్ 12 (సామజిక తెలంగాణ ) బదిలీపై వెళ్లిన మల్లేశంపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డికి గ్రామ పాలకవర్గం, మహిళా సంఘాలు, గ్రామ ప్రజలు ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. శుక్రవారం మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ జక్క యశోద, ఉప సర్పంచ్ గణేష్, మహిళా సంఘాల సభ్యులు పూలమాలలు, శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ దార సత్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన వారు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఉద్యోగం అనేది ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం అని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ప్రతి ఉద్యోగి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి రాజిరెడ్డి అందించిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం రాజిరెడ్డి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రమేష్, నరేష్, అనిత, స్వప్న, గాదె కిరణ్, రేణుక, సాజిదా, వీఓఏ అనిత, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్‌ఏ ల అవగాహన మరియు శిక్షణ సదస్సులో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సామాజిక తెలంగాణ. నియోజకవర్గం లోని కొంపల్లి ఎస్ఎన్ఆర్ గార్డెన్ లో టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఎల్ఏ అవగాహన మరియు శిక్షణ సదస్సుకు స్థానిక మాజీశాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఈ బిఎల్ఎ శిక్షణ కార్యక్రమ ఇంచార్జ్ ఎం ఏ ఫహీమ్ తో కలిసి పాల్గొన్నారు... ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి, ఎన్నికల ప్రక్రియ సమర్థ నిర్వహణలో బూత్ స్థాయి ఏజెంట్ల (బి ఎల్ ఏ) పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నాను. నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చాను, ప్రతి బూత్ స్థాయి లో ఉన్నటువంటి ఏజెంట్లు సర్ కార్యక్రమంలో తప్పనిసరిగా పాల్గొని నకిలీ ఓటర్ల తొలగించే విధంగా అధికారులతో సమన్వయం చేసుకుంటూ బూత్ లెవెల్ ఆఫీసర్ తో కలిసి క్షేత్ర స్థాయి లో పనిచేయాలని పిలుపునిచ్చారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లి వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం లక్ష్యంగా పనిచేయాలన్నారు.... ఈ శిక్షణ సదస్సులో స్థానిక ఇన్చార్జ్ హనుమంత్ రెడ్డి మరియు కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు భూపతి రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , కిషోర్ రెడ్డి, మైపాల్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు,స్థానిక డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు...

## గంగిపల్లి డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తం

**- తక్షణమే నూతన డ్రైనేజీలను నిర్మించాలి.**




మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 12,(సామాజిక తెలంగాణ),: మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం గంగిపల్లి గ్రామ పంచాయతీలో డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ఇళ్ల మధ్య నుంచి వచ్చే మురికి నీరు ఎక్కడికీ పారక నిలిచి పోయింది. కొత్త మురికి కాలువల నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ చెన్నూరు ఎమ్మెల్యే, గనులు-కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి పలుమార్లు దరఖాస్తులు సమర్పించినా ఫలితం కనిపించడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు నిలిచి ఉండటంతో చుట్టుపక్కల ఇళ్లకు తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోంది. వర్షాకాలంలో వరద నీటితో పాటు పాములు, చెత్త కొట్టుకురావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తక్షణ చర్యలు తీసుకుని నూతన డ్రైనేజీ కాలువల నిర్మాణం చేపట్టి మురికి నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# ఈనెల 14న దివంగత మునీర్ పుస్తకావిష్కరణ

**మందమర్రి జూన్ 12: (సామాజిక తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర ఉత్తమ జర్నలిస్ట్ అవార్డు గ్రహీత దివంగత ఎండి మునీర్ పుస్తకావిష్కరణ కార్యక్రమం ఈనెల 14 ఆదివారం రోజున మందమర్రి పట్టణంలోని సి.ఈ.ఆర్ క్లబ్ లో నిర్వహించడం జరుగుతుందని మునీర్ మిత్రులు శ్రేయోభిలాషులు చందర్,వాసాల శంకర్, ఉప్పులేటి నరేష్,పల్లె సమ్మయ్య లు పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగిగా,జర్నలిస్టుగా నాలుగు దశాబ్దాల పాటు రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి వాటికి పరిష్కారం చూపిన ప్రజానేత అని పేర్కొన్నారు.దేశ ప్రగతి కోసం పకృతికి విరుద్ధంగా బొగ్గు బావుల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను కళ్ళకు కట్టినట్టు వార్త కథనాలు రాసిన కలం యోధుడని వారు అన్నారు.నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలు పోయేంతవరకు పని చేశాడని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మునీర్ అంటే తెలియని వారు ఎవరు ఉండరని అందుకే ఆయన జ్ఞాపకార్థం




ఆయన ఈ ప్రాంతానికి చేసిన సేవలను మననం చేసుకుంటూ ఈ కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి,తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం, మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,మాజీ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ పలువురు పత్రిక సంపాదకులు హాజరవుతున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాత్రికేయులు ,తదితరులు ,పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి అస్థిపంజరం లభ్యం

**మందమర్రి జూన్ 12: (సామాజిక తెలంగాణ):** మందమర్రి మండలంలో ని సారంగపల్లి అటవీ ప్రాంతంలో ఒక గుర్తు తెలియని పురుషుడి అస్థిపంజరం లభ్యమవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సారంగపల్లి గ్రామానికి చెందిన మేకల కాపరి కేశవగేని బాలయ్య అనే వ్యక్తి శుక్రవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో తన మేకలను మేపడానికి సారంగపల్లి అటవీ లోపలికి వెళ్ళాడు.ఆ సమయంలో అడవిలో ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి,కేవలం అస్థిపంజరం రూపంలో పడి ఉండటాన్ని గమనించాడు. భయాందోళనకు గురైన బాలయ్య వెంటనే ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ బచ్చలి రాములుకు సమాచారం అందించాడు.సర్పంచ్ ద్వారా విషయం తెలుసుకున్న సారంగపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య, సర్పంచ్ మరియు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ కేవలం తల భాగం, చేతులు,కాళ్ళ ఎముకలు మాత్రమే మిగిలి ఉన్న అస్థిపం జరాన్ని గుర్తించారు. మృతదేహం పక్కన లేత నీలం రంగు ప్యాంటు,దానికి బెల్టు ధరించి ఉంది. మృతదేహంపై చర్మం, మాంసం





ఏమీ లేకుండా పూర్తిగా అస్థిపంజరంగా మారిపోవడంతో, అడవి జంతువులు మృతదేహాన్ని తినివేసి ఉంటాయని భావిస్తున్నారు. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శి పుప్పాల సవ్య మందమర్రి పోలీస్ స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. మందమర్రి పోలీసులు కేసు నమోదు చేసుకుని, సదరు వ్యక్తి ఎవరు ఎక్కడి నుండి వచ్చారు అనే కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహం లభించిన ప్రాంతాన్ని క్లూస్ టీమ్ మరియు ఉన్నతాధికారులు సందర్శించి ఆధారాలు సేకరిస్తున్నారు.

# పాఠశాల పునఃప్రారంభానికి ముందే విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**-అడిషనల్ కలెక్టర్ డా.అశ్విని తానాజీ వాకడే.**

**(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)జూన్-12** కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్వని తానాజీ వాకడే ఐఏఎస్ పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఎలగందల్,కొత్తపల్లి మండలంలోని విద్యాసంస్థలను సందర్శించి,మౌలిక వసతుల పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలగందల్ మోడల్ స్కూల్,జడ్పీహెచ్ఎస్ హైస్కూల్,కేజీబీవీ మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన ఆమె,అక్కడ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు,భవనాల మరమ్మతులు,తాగునీరు,పారిశుద్ధ్యం,విద్యుత్ మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు. పరిశీలనలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు



ఆదేశాలు జారీ చేశారు.పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి,పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని వసతులతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను సన్నద్ధం చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్,ప్లానింగ్ సమన్వయాధికారి మిలుకూరి శ్రీనివాస్,కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మా ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# విద్య కమిషన్ సభ్యుడు వెంకటేష్ ను కలిసిన నాయకులు

**ఆమనగల్లు, జూన్ 12 సామాజిక తెలంగాణ** తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ ను కడ్తాల్ మండల పరిధిలోని మైసిగండి మైసమ్మ దేవస్థానం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కావాలి శ్రీశైలం మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నుండి వంగూరు కు పలు కార్యక్రమాలకు వెళ్తున్న తరుణంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రవేట్ పాఠశాల ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్య కమిషన్ సభ్యుడు వెంకటేష్ ను కోరినట్లు శ్రీశైలం తెలిపారు. ఆయన వెంట రేవంత్ రెడ్డి మిత్ర మండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్, నాయకులు గోసుల వెంకటేష్ యాదవ్, దినేష్ సాగర్, విజయ్, మంద రాకేష్, రాములు, శేఖర్, శ్రీరామ్ తదితరులు ఉన్నారు.

# ఎస్ఐఆర్ పై జైపూర్, కుందారం బిఎల్ఓ,బిఎల్ఏ లకు శిక్షణ

**-2002 ఓటర్ జాబితా పేర్లు తప్పనిసరిగా అందించాలని తహశీల్దార్ వనజారెడ్డి ఆదేశం.**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 12, (సామాజిక తెలంగాణ):** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ఎస్ఐఆర్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు శుక్రవారం ఉదయం జైపూర్ రైతు వేదిక వద్ద, మధ్యాహ్నం కుందారం రైతు వేదిక వద్ద శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన సహాయ ఓటరు రిజిస్ట్రేషన్ అధికారి జైపూర్ తహశీల్దార్ వనజారెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రాముఖ్యతను పకడ్బందీగా వివరించారు. 2002 ఓటర్ జాబితాలో పేర్లున్న తండ్రి, తల్లి, నానమ్మ, తాతయ్యల పేర్లు, ఓటర్ కార్డు నంబర్లను తప్పనిసరిగా సంబంధిత బిఎల్ఓ కు అందజేసేలా అందరూ సమగ్రంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. 2002 ఓటర్ జాబితా కోసం http://ceotelangana.nic.in వెబ్‌సైట్‌లో ELECTORAL ROLL OF SIR – 2002 ఆప్షన్ క్లిక్ చేసి, ఆయా పోలింగ్ స్టేషన్ సెలక్ట్ చేసుకోవడం ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు.ఈ శిక్షణలో జైపూర్ నాయబ్ తహశీల్దార్ సంతోష్, ఎంపీడీఓ జి. సత్యనారాయణ, బిఎల్ఓ సూపర్‌వైజర్లు తిరుపతి, అపర్ణదేవి, ఉషారాణి, స్వామి, అన్ని గ్రామాల జిపిఓ లు, ఇందారం సర్పంచ్ ఎండీ. ఫయాజ్, మిట్టపెల్లి సర్పంచ్ మనోహర్, ముదిగుంట సర్పంచ్ రవికుమార్, కుందారం సర్పంచ్ కె. వినోద-కిష్టయ్య, కిష్టాపూర్ సర్పంచ్ దుర్గం మహేష్, వేలాల సర్పంచ్ స్వప్న-నగేష్, బెజ్జాల సర్పంచ్ స్రవంతి-రాజనర్సు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, మండలంలోని అన్ని బిఎల్ఓ, బిఎల్ఏ లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భూమి లేని పేదలకు ఉచితంగా ప్రమాద భీమా

**- మానవత్వం చాటుకున్న కీర్తిశేషులు వెంకటయ్య కుటుంబ సభ్యులు**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ జూన్ (12):** గోపాల్ పేట మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన వారాల వెంకటయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వారాల గోపాలమ్మ భర్త రాములు, గ్రామం లోని భూమి లేని నిరుపేదలైన 32 మందిని గుర్తించి పోస్ట్ ఆఫీస్ ఖాతాలు తెరచి, ఉచితంగా 10 లక్షల భీమా సౌకర్యం కల్పించారు. సుమారుగా 27000 రూపాయలతో భీమా చేయించినట్లు వారు తెలిపారు. ఈ భీమా సౌకర్యానికి గ్రామ సర్పంచ్ శారధ సురేష్, ఉప సర్పంచ్ మొగులాల్ సహకరించినట్లు వారాల కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామంలోని మిగిలిన వారికీ కూడా భీమా చేయించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారాల కుటుంబ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేసిరెడ్డి, నారాయణ రావు, దాన్నయ్య, చంద్రారెడ్డి, నిరంజన్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో కి మారేపు భూశంకర్‌ను, మారేపు అంజమ్మ ను ఆహ్వానించి టిఆర్ఎస్ కండువా కప్పిన కవితక్క



**(సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట/సామాజిక తెలంగాణ పత్రిక)జూన్ 12** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పాత్రికేయుడు మారేపు భూశంకర్ను మారేపు అంజమ్మను టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క ఆహ్వానించారు. హైదరాబాదులోని కవితక్క నివాసంలో తాము కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీలో అభివృద్ధి కొరకు ఎంతో కృషి చేస్తామని కష్టపడి పార్టీని బలోపేతం చేస్తామని మా రేపు భూశంకర్,మారేపు అంజమ్మలు, తెలిపారు, హైదరాబాదులోని కవితక్క నివాసంలోని కలిసి కవితక్కకు పూల గుచ్చం ఇచ్చి శాలువా కప్పి సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని కవితక్క నేతృత్వంలో బడుగు బలహీన వర్గాల బీసీ బిడ్డలంతా ఏకం కావాలని కలిసికట్టుగా ఉండి బీసీ బిల్లులపై పోరాటం చేసి సాధించుకోవాలన్నారు, అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర కాబోయే సీఎం కవితక్క అని వారు కొనియాడారు.

## వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసిన కరీంనగర్ పార్లమెంట్ కో-ఇంచార్జ్ కొండూరి గాంధీ బాపు

**-పలు సమస్యలు ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరిన కొండూరి గాంధీ బాపు.**



(సిరిసిల్ల జిల్లా/సామాజిక తెలంగాణ పత్రిక)జూన్-12
వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పలు సమస్యలు పరిష్కరించాలని కోరిన కరీంనగర్ పార్లమెంట్ కో-ఇంచార్జ్ కొండూరి గాంధీ బాపు వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం మరియు ఎల్లారెడ్డిపేట మండలంలో రెవెన్యూ అధికారులు,ఫారెస్ట్ అధికారులు కలిసి జాయింట్ సర్వే నిర్వహించాలని అసలు ఏదీ రెవెన్యూ ల్యాండ్ అని, ఫారెస్ట్ ల్యాండ్ ఏది అని సర్వే చేసి నిర్ధారించాలని,రైతులను మరియు గ్రామస్తులను భయాందోళనకు గురి చేయవద్దని తెలిపారు,ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులలో ఎల్ నినో తీవ్ర రూపం దాల్చుతున్న కారణంగా మొక్కలు నాటడం కరెక్ట్ కాదని,ఫారెస్ట్ ల్యాండ్ సర్వే చేసి అడవులను ఏ విధంగా పచ్చదనం చేయాలని నిర్ణయం తీసుకోవాలని తెలిపారు,మల్కపేట రిజర్వాయర్ నుండి సముద్ర లింగాపూర్ కు వస్తున్న కెనాల్ నుండి గుండారం చెరువులోకి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా చెరువులోకి నీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మూడు అంశాలపై ఆది శ్రీనివాస్ తో కొండూరు గాంధీ బాపు చర్చించారు,ఆది శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకుంటామని రైతులకు గ్రామ ప్రజలకు ఎలాంటి హాని జరగకుండా వారి సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా నడుచుకుంటూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## నారాయణపేట జిల్లా నూతన కలెక్టరేట్ (ఐడిఓసి) భవనాల పనులు పరిశీలించిన - మంత్రి డా వాకిటి శ్రీహరి





మక్తల్ 12 జూన్ (సామాజిక తెలంగాణ)
నారాయణ పేట జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కాంప్లెక్స్ (ఐ డి ఓ సి ) కలెక్టరేట్ భవనాల పనులను రాష్ట్ర క్రీడా పాడి పరిశ్రమాభివృద్ధి పశుసంవర్ధక మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు జిల్లా కలెక్టర్ ప్రియాంక తో కలిసి భవనం మొత్తం తిరిగి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు బిల్డింగ్ లోని మీటింగ్ హాల్ ను పరిశీలించి తగు సూచనలు చేశారు కలెక్టరేట్ బిల్డింగ్ ప్రాంగణంలోనే హెలిపాడ్ ను ఏర్పాటు చేయవలసిందిగా అధికారులకు సూచన చేశారు ఈ ఏడాది పంద్రాగస్టు వరకు భవన నిర్మాణం పూర్తి చేసి ఐడిఓసి భవనాలను అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మంత్రి డా వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులు పాల్గొన్నారు

# మైనర్ బాలుడి వద్ద గంజాయి స్వాధీనం

**-130 గ్రాముల ఎండు గంజాయి పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులు**



సామాజిక తెలంగాణ దోమ మండలం జూన్12
వికారాబాద్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై అధికారులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో దోమ మండల పరిధిలోని బడెంపల్లి గ్రామంలో గంజాయి సరఫరా చేస్తున్న ఓ మైనర్ బాలుడిని గుర్తించిన ఎక్సైజ్ శాఖ పోలీసులు అతని వద్ద నుంచి 130 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కొంత సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించిన అధికారులు గంజాయి విక్రయానికి సిద్ధంగా ఉంచిన ఎండు గంజాయిని స్వాధీనం చేసుకుని బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, యువత మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ అధికారులు సూచించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.

# క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణను పెంపొందిస్తాయి

**-క్రీడలు విద్యార్థులను మానసికంగా దృఢంగా తీర్చిదిద్దుతాయి.**
**-క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం,వసతులు కల్పించేందుకు కృషి.**
**-మేయర్ కొలగాని శ్రీనివాస్.**






(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక ప్రతినిధి ప్రవీణ్)జూన్-12
కరీంనగర్ నగరపాలక సంస్థ మరియు జిల్లా యువజన,క్రీడా శాఖ (డివైస్ఓ)సంయుక్త ఆధ్వర్యంలో బాలబాలికల కోసం నిర్వహించిన ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ గారు మాట్లాడుతూ,విద్యార్థుల సమగ్ర వికాసానికి క్రీడలు ఎంతో అవసరమని అన్నారు.మే 11న అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైన ఈ వేసవి క్రీడా శిబిరం జూన్ 12 వరకు విజయవంతంగా కొనసాగిందని తెలిపారు.దాదాపు 17 క్రీడా అంశాలలో 28 మంది అనుభవజ్ఞులైన కోచ్ల ఆధ్వర్యంలో శిక్షణ అందించగా,ఈ ఏడాది రికార్డు స్థాయిలో సుమారు 1400 మంది బాలబాలికలు పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు.క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం,నాయకత్వ లక్షణాలు,జట్టు భావన మరియు క్రమశిక్షణను పెంపొందిస్తాయని మేయర్ తెలిపారు.చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని,క్రీడలు విద్యార్థులను మానసికంగా దృఢంగా తీర్చిదిద్దుతాయని అన్నారు.శిబిరంలో పాల్గొన్న విద్యార్థులకు నగరపాలక సంస్థ తరఫున పాలు, గుడ్లు,అరటిపండ్లు,త్రాగునీరు వంటి పౌష్టికాహార సదుపాయాలు కల్పించడంతో పాటు కోచ్లకు తగిన గౌరవ వేతనం అందించినట్లు వివరించారు. భవిష్యత్తులో కరీంనగర్కు చెందిన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం,వసతులు కల్పించేందుకు నగరపాలక సంస్థ కట్టుబడి ఉందని మేయర్ స్పష్టం చేశారు.విద్యార్థుల అభ్యర్థన మేరకు రాబోయే రోజుల్లో 3 నుంచి 5 ప్రధాన క్రీడా అంశాలలో ప్రతిరోజూ సాయంత్రం వేళల్లో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా శిబిరాన్ని విజయవంతం చేసిన జిల్లా క్రీడా శాఖ అధికారులను, కోచ్లను,తల్లిదండ్రులను,పాల్గొన్న విద్యార్థులను మరియు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మేయర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమానికి నగర పాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మాజీ మేయర్ మరియు కార్పొరేటర్ రవీందర్ సింగ్, అడిషనల్ కమిషనర్ సువార్త మరియు మహమ్మద్ అయజ్ నగరపాలక సంస్థ అధికారులు, (డివైస్ఓ) శ్రీనివాస్ గౌడ్, ఒలింపిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ జనార్ధన్ రెడ్డి,(ఎస్ జి ఫ్)సెక్రెటరీ వేణు గోపాల్ కో-ఆప్షన్ సభ్యులు,క్రీడాకారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# బ్యాండ్ కళాకారులకు అండగా నిలుస్తున్న బీవీకేఎస్ సంఘం

**-ర్యాలీ సదస్సు పోస్టర్ను ఆవిష్కరించిన మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్**



చింతపల్లి జూన్12(సామాజిక తెలంగాణ)
చింతపల్లి మండల గోడకొండ్ల గ్రామం లో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల బీవీకే సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16న హైదరాబాద్లో నిర్వహించనున్న భారీ ర్యాలీ, సదస్సు పోస్టర్ను చింతపల్లి మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివాహాలు, శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాల్లో తమ కళతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బ్యాండ్ కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సంఘం చేపడుతున్న ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. కళాకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారి జీవనోపాధి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో హైదరాబాద్లో నిర్వహించనున్న ఈ ర్యాలీ, సదస్సులో రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కళాకారుల సంక్షేమానికి సంబంధించిన పలు డిమాండ్ల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్యాండ్ వాయిద్య కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు పడకంటి సుదర్శన్, ఉపాధ్యక్షుడు కొంగరి శివ, కార్యదర్శి పోలేపల్లి జంగయ్య, సహాయ కార్యదర్శి నాగిళ్ల మధుసూదన్, కోశాధికారి గ్యార శివ కుమార్ పాల్గొన్నారు. సంఘం నాయకులు, కళాకారులు మరియు స్థానిక ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బ్యాండ్ కళాకారుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం చేపడుతున్న ఈ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని నాయకులు కోరారు.

# రైతుల కేది భరోసా

**- సాగు పెట్టుబడుల కోసం రైతుల తండ్లాట**




ఆమనగల్లు, జూన్ 12 సామాజిక తెలంగాణ.
ఖరీఫ్ లో రైతులు దుక్కులు దున్ని పంటలు వేస్తున్న సమయం ఆసన్నమైన వేల, పంట పెట్టుబడికి డబ్బులు లేక విలవిల పోతున్న రైతన్నలు. ప్రభుత్వ అందించే రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్న రైతన్నలు. కల్వకుర్తి నియోజకవర్గంలో వ్యవసాయమే జీవనాధారంగా బతుకు సాగిస్తున్న రైతన్నలకు ప్రభుత్వం అందించే రైతు భరోసా డబ్బులు అందించకపోవడం పట్ల నిరాశే మిగిలిందని చెప్పాలి. మృగశిర కార్తి ప్రవేశించడంతో రైతన్నలు దుక్కి దున్ని విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో రైతు భరోసా డబ్బులు విడుదల కాకపోవడం పట్ల రైతులకు నిరాశ మిగిలిందని చెప్పాలి.

**పంటల సాగుకు పెరిగిన ఖర్చులు.**

విత్తనాలు, ఎరువులు, ట్రాక్టర్ల, కూలీల ఖర్చులు గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం పత్తి మొక్కజొన్న వరి పంటల సాగు చేసేందుకు సిద్ధమవుతుండగా, ఒక్కో రైతుకు గత సంవత్సరం కంటే వేలాది రూపాయలు అధిక భారం పడుతుండటంతో రైతన్నలు ఇబ్బందుల పాలవుతున్నారు. ఇప్పటికీ రైతు భరోసా నిధులు జమ కాకపోవడంతో రైతన్నలు బ్యాంకుల చుట్టూ ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధిక వడ్డీలతో అప్పులు తీసుకొని పంటలు సాగు చేస్తున్న రైతన్నలు. ఈ సమయంలో కూడా రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడం పట్ల రైతుల్లో ఆందోళన మొదలైంది. సమయానికి డబ్బు లేక ఫర్టిలైజర్ షాపుల్లో విత్తనాలు ఎరువులు ఉద్దెరా తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# కుక్కల బెడదతో రైతులు, ప్రజలు బెంబేలెత్తుతున్నారు

**-నాటు కోళ్లు, దూడలు, గొర్రె పిల్లలపై దాడులు**
**వాహనదారులకు ముప్పు**



**షాద్‌నగర్, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ కమ్మదనం రోడ్ పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. గుంపులుగా తిరుగుతున్న కుక్కలు నాటు కోళ్లు, ఆవు దూడలు, బర్రె దూడలు, గొర్రె పిల్లలపై దాడులు చేసి చంపేస్తుండటంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. రహదారుల వెంట ప్రయాణించే వాహనదారులు, పాదచారులపై కూడా కుక్కలు దాడి చేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శుక్రవారం ఉదయం కమ్మదనం రోడ్డులోని శ్రీ లక్ష్మీ నరసింహ డైరీ సెంటర్ సమీపంలో కుక్కలు నాటు కోళ్లను చంపడంతో పాటు దూడలు, గొర్రె పిల్లలపై దాడులు చేశాయని డైరీ నిర్వాహకులు తెలిపారు. వీధి కుక్కల సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టి ప్రజలకు, పశువులకు, వాహనదారులకు నష్టం జరగకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# వర్షాకాలానికి ముందస్తు చర్యలు

**- నీరు నిల్వకుండా ప్రత్యేక ఏర్పాట్లు**
**- మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్**



**షాద్‌నగర్, జూన్ 12 (సామాజిక తెలంగాణ.**
షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలోని పలు వార్డుల్లో వర్షపు నీరు రోడ్లపై నిల్వకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ తెలిపారు. శుక్రవారం ఆయన 18వ వార్డులోని భాగ్యనగర్ కాలనీ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లపై నీరు నిల్వకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు సమస్యాత్మక ప్రాంతాల్లో తక్షణ పరిష్కార చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పెంటయ్య, కో-ఆప్షన్ సభ్యుడు సుజీవన్, సీనియర్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి, చందు లాల్, కత్తి చంద్రశేఖరప్ప, తంగడపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యలు పరిష్కరించాలి

**-బోడుప్పల్ సర్కిల్‌లో పర్యటించిన మాజీ మేయర్**
**తోటకూర అజయ్ యాదవ్**




**బోడుప్పల్, జూన్ 12 (సామాజిక తెలంగాణ.**
బోడుప్పల్ సర్కిల్‌లోని అశోక్ నగర్ కాలనీలో మంచినీటి సమస్యలపై స్థానికుల విజ్ఞప్తి మేరకు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ పర్యటించారు. లో ప్రెషర్ సమస్యపై ఆయన హెచ్‌ఎండబ్ల్యూఎస్‌ఎస్‌బీ చెంగిచర్ల మేనేజర్ యాదగిరితో చర్చించి, కాలనీవాసులకు నీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. మేనేజర్ యాదగిరి సానుకూలంగా స్పందిస్తూ, సాధ్యమైనంత త్వరలో సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్‌లో చిక్కుకున్న వ్యక్తి

**-సకాలంలో స్పందించిన డి.ఏల్.ఎఫ్ సిబ్బంది**



**ఉప్పల్, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
ఉప్పల్ స్కైవాక్ లిఫ్ట్‌లో ఓ వ్యక్తి చిక్కుకున్న ఘటన గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న డి.ఏల్.ఎఫ్ సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితుడిని సురక్షితంగా బయటకు తీశారు. లిఫ్ట్ సాంకేతిక లోపం కారణంగా ఈ ఘటన జరిగినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. బాధితుడు మాట్లాడుతూ, "చాలా భయభ్రాంతులకు గురయ్యాను, సకాలంలో డి.ఏల్.ఎఫ్ సిబ్బంది వచ్చి నన్ను కాపాడారు" అని తెలిపాడు. ప్రతిరోజూ వేల సంఖ్యలో ప్రజలు స్కైవాక్‌ను ఉపయోగిస్తున్నందున, ఇలాంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా లిఫ్ట్ సెక్యూరిటీని బలోపేతం చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి

**-ఒకరికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు**

**అడవిదేవులపల్లి, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
అడవిదేవులపల్లి మండల పరిధిలోని ముది మాణిక్యం గ్రామానికి వెళ్లే రహదారిలో అతివేగంతో ఎదురెదురుగా వెళ్తున్న రెండు బైకులు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే పగిళ్ల అక్కులు, అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన బొమ్మకంటి నరసయ్య మృతి చెందారు. మరో వ్యక్తి తీవ్రంగా గాయపడగా, వెంటనే మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ శేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## యదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రైవేటీకరణపై మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆగ్రహం



**మిర్యాలగూడ, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
యదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను ప్రైవేటీకరించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ, ఈ ప్లాంట్ వేలాది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే మహత్తర ప్రాజెక్ట్ అని, భూసేకరణ సమయంలో ప్రజలు ఉద్యోగాల నమ్మకంతో సహకరించారని గుర్తు చేశారు. ఇంకా 700 మంది భూ నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయకుండా ప్రైవేటీకరణ పేరుతో వారి భవిష్యత్తును అంధకారంలోకి నెడుతోందని విమర్శించారు. ప్రైవేటీకరణ వల్ల స్థానిక యువత ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటాయని, ప్రజా ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రజావ్యతిరేక విధానాలను బీఆర్ఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని తెలిపారు. నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని, భూ నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.


# రైతు అభివృద్ధికి రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్**



**ఆమనగల్లు, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
రైతు అభివృద్ధికి రైతు రిజిస్ట్రేషన్ చాలా అవసరమని ఆమనగల్లు మండల వ్యవసాయ అధికారి పెద్ది శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రైతు రిజిస్ట్రేషన్ చేస్తే రైతుల పూర్తి వివరాలు ప్రభుత్వానికి అందుబాటులో ఉంటాయని, దీంతో రైతులకు రావాల్సిన పథకాలు సకాలంలో అందుతాయన్నారు. రైతు రిజిస్ట్రేషన్ ఉంటే పీఎం--కిసాన్, రైతు బీమా, పంటల బీమా, ఎరువులు, విత్తనాలు, సబ్సిడీలు, రాయితీలు వంటి ప్రభుత్వ పథకాలు నేరుగా రైతులకు అందుతాయని తెలిపారు. భూమి వివరాలు, పంట వివరాలు, బ్యాంకు ఖాతా వివరాలు అన్నీ ఒకేచోట నమోదు కావడం వల్ల జాప్యం లేకుండా రైతులకు సేవలు అందుతాయని పేర్కొన్నారు. తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం ద్వారా ప్రతి రైతు తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా వివరాలతో సమీపంలోని రైతు సేవా కేంద్రం లేదా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని చెప్పారు. ఇందుకు ఎలాంటి ఫీజు ఉండదని తెలిపారు. ఆమనగల్లు మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని వెంటనే తమ రైతు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# ఆర్యవైశ్య మహాసభలో పాపిశెట్టి రాము



**ఆమనగల్లు, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
హైదరాబాద్ చంపాపేటలోని సామ సరస్వతి గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణస్వీకారం మరియు ఇటీవల జరిగిన మున్సిపల్, పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన ఆర్యవైశ్య ప్రజా ప్రతినిధులకు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ సమక్షంలో అభినందన సత్కారం నిర్వహించారు. ఈ వేడుకలకు ఆమనగల్లు పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ అధ్వర్యంలో పాపిశెట్టి రాము ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్యవైశ్యుల విద్య, ఉపాధి, సంక్షేమ కార్యక్రమాల కోసం తమ వంతు కృషి చేయాలని, యువతకు మార్గదర్శకంగా ఉండాలని, సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ సేవా కార్యక్రమాలను విస్తరించాలని సూచించినట్లు రాము తెలిపారు.

## 15న ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, జూన్ 12 సామాజిక తెలంగాణ.**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 15న (సోమవారం) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ పిఆర్ఓ ఎంఏ పాష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాషా కోరారు. కంటిచూపు మందగించిన వారు తమ గుర్తింపు కార్డులైన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నెంబర్ తమ వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran<
printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor
P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com